మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
ఆదివారం
10-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 247
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

శ్రావణ మాసం, ఆదివారం, తిథి : ఏకాదశి సా.09.28 వరకు, నక్షత్రం: పునర్వసు, సా:05.06 వరకు, వర్జ్యం: తె.02.04-03.52 వరకు, దుర్ముహూర్తం: సా.04.41-05.30 వరకు, రాహుకాలం: సా.04.47-06.19 వరకు



మొరాకోలో మృత్యుఘోష..

1000 దాటిన మరణాలు..
వందల మంది పరిస్థితి విషమం!

5

బాబు అరెస్ట్

- స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసు
- నంద్యాలలో అరెస్ట్.. విజయవాడకు తరలింపు
- ఏ కారణంతో అరెస్ట్ చేశారంటూ బాబు నిలదీత
- చంద్రబాబు అరెస్ట్‌పై కారణాలు ప్రశ్నించిన టీడీపీ నేతలు

చంద్రబాబును అరెస్టు చేసిన సీఐడీ పోలీసులు

నంద్యాల, సెప్టెంబర్ 9 (మనం న్యూస్):

తనను కూడా అరెస్ట్ చేస్తారేమో.. అయినా భయపడను అన్న రెండ్రోజులకే అనుకున్నట్లుగానే టీడీపీ అధినేత, మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సిఐడి పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం తెల్లవారు జామున నంద్యాలో అరెస్ట్ చేసి విజయవాడకు తరలించారు. స్కిల్ డెవలప్ మెంట్ స్కామ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబును పోలీసులు అరెస్టు చేశారు. తొలుత నంద్యాలలోని ఆర్.కె.ఫంక్షన్ హాల్ వద్ద ఆయన బస చేసిన బస్సు వద్దకు పోలీసులు చేరుకున్నారు. ఆయనతో మాట్లాడి అదుపులోకి తీసుకున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించి చంద్రబాబును అరెస్టు చేసినట్లు సీఐడీ పోలీసులు తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం.. ఆయన కాన్వాయిలోనే ఎన్ఎస్‌జీ భద్రతతో విజయవాడ తరలిస్తున్నట్లు తెలిపారు. అరెస్టుకు సంబంధించిన పత్రాలపై చంద్రబాబు సంతకం చేశారు. విజయవాడలోని ఏసీబీ కోర్టులో చంద్రబాబును హాజరుపరిచే అవకాశం ఉంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ..మిగతా 2లో

న్యాయం గెలుస్తుంది.. చట్టాన్ని గౌరవిద్దాం

టీడీపీ కార్యకర్తలకు చంద్రబాబు సూచన

తాడేపల్లి సిట్ కార్యాలయానికి చంద్రబాబు తరలింపు

02

నేటి యుగంలో యుద్ధం ఉండకూడదు

జీ20 కూటమిలో కీలక ప్రకటనలు

21వ శతాబ్దం చాలా ముఖ్యమైనది

'సబ్‌కా సాథ్.. స్ఫూర్తితో ముందుకెళ్లాలి'..
ప్రపంచంలో నమ్మకాన్ని కోల్పోయేలా ఉక్రెయిన్ యుద్ధం
పరస్పర నమ్మకంతో కలిసి ముందుకు సాగాలి
యుద్ధంతో ఏర్పడిన సంక్షోభాన్ని ఎదుర్కోవాలి
ప్రపంచానికి కొత్త దిశ, దశ సూచించడానికి కీలక సమయం
పాత సవాళ్లు ఇప్పుడు కొత్త సమాధానాలు కోరుతున్నాయి
హ్యూమన్ సెంట్రిక్ అప్రోచ్‌తో ముందుకు సాగాలి
ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం
జీవ ఇంధనంపై ప్రపంచ కూటమి ఏర్పాటు..
ప్రారంభోపన్యాసంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

వివరాలు.. 5లో

స్కిల్ డెవలప్‌మెంట్‌లో రూ.550 కోట్ల స్కామ్

స్కామ్‌లో ప్రభుత్వానికి రూ.371 కోట్ల నష్టం

నకిలీ ఇన్ వాయిస్ ద్వారా షెల్ కంపెనీలకు నిధులు మళ్లింపు

ఈ కేసులో నారా లోకేశ్‌ను కూడా ప్రశ్నించాల్సి ఉందని మీడియా సమావేశంలో సీఐడీ అడిషనల్ డీజీ సంజయ్

అమరావతి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సీఐడీ అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చంద్రబాబు అరెస్టుపై సీఐడీ అడిషనల్ డీజీ సంజయ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం 6 గంటలకు నంద్యాలలో చంద్రబాబును అరెస్ట్ చేసినట్లు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం పేరిట 550 కోట్ల స్కామ్ జరిగినట్లు పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వానికి 371 కోట్ల నష్టం వచ్చిందని చెప్పారు. నకిలీ ఇన్ వాయిస్ ద్వారా షెల్ కంపెనీలకు నిధులు మళ్లించినట్లు తెలిపారు. అలాగే తమ దర్యాప్తులో ..మిగతా 2లో

నా బాధ చెప్పుకోవడానికి దుర్గమ్మ దగ్గరికొచ్చాను

2

ఆయనకు మనోధైర్యం ఇవ్వాలని దుర్గమ్మను కోరా
చంద్రబాబు రాష్ట్ర ప్రజల బాగు కోసం పోరాటం చేస్తున్నారు
చంద్రబాబు అరెస్టుపై ఆయన సతీమణి నారా భువనేశ్వరి

జీ20 అతిథుల ముందు..

వాస్తవాలను దాచిపెడుతున్నారు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

కేంద్రంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన రాహుల్

5

విదేశీ అగ్రనేతలకు దేశీయ రుచులు

రాష్ట్రంలో అరాచక పాలన

విశాఖపట్నంలో జనసేనాని అడ్డుకున్న పోలీసులు
చంద్రబాబు అరెస్ట్‌పై పవన్ మండిపాటు
ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యిందన్న దళకేంద్రుడు

అమరావతి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): టీడీపీ అధినేత చంద్ర బాబును అరెస్ట్ చేయడంపై జనసేనాని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. వైసీపీ అరాచకాలు హద్దుమీరాయన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బ తిన్నాయని అన్నారు. ప్రాథమిక ఆధారాలను కూడా చూపించకుండానే అర్ధరాత్రి వేళల్లో అరెస్ట్ చేసే విధానాన్ని ఏపీలో అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది విశాఖపట్నంలో జనసేనపై పోలీసు వ్యవస్థ ఏ విధంగా వ్యవహరించిందో అందరూ చూశారని చెప్పారు. ఏ తప్పు చేయని జనసేన నాయకులపై హత్యాయత్నం ..మిగతా 2లో

అక్రమ అరెస్టు కాదు.. అనివార్యమైన అరెస్టు

అనేక కుంభకోణాల్లో సూత్రధారి చంద్రబాబు
వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు
చంద్రబాబు అరెస్ట్‌పై మంత్రి అంబటి రాంబాబు

2

మంచిమాట

తలదించుకున్న ప్రతివారు తప్పు చేసినట్లు కాదు తగ్గిన ప్రతివారు చేతకాని వారు కాదు కొన్నిసార్లు నెగ్గడం కంటే తగ్గడం వల్లే మంచి అవుతుంది.

శుభోదయం

బాబు అరెస్ట్‌తో భగ్గుమన్న టీడీపీ శ్రేణులు

ధర్నాలు, రాస్తారోకోలు.. దిష్టిబొమ్మల దహనం
అక్కడిక్కడ టీడీపీ నేతల అరెస్ట్‌తో ఉద్రిక్తత
ఆందోళనకు దిగిన ఎమెల్యే వేగుళ్ల అరెస్ట్

2

పిచ్చోడు లండన్‌కు.. మంచోడు జైలుకు

చంద్రబాబు అరెస్ట్‌పై మండిపడ్డ లోకేశ్

కోనసీమ, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో ఏపీ అట్టుడుకుతోంది. ఈ క్రమంలోనే చంద్ర బాబు అరెస్ట్‌పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ..మిగతా 2లో

చంద్రబాబు అరెస్ట్‌లో రాజకీయం లేదు

అవినీతి జరగలేదని నిరూపించుకోవాలి: సజ్జల

అమరావతి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): చంద్రబాబు అరెస్ట్‌లో ఎలాంటి రాజకీయ కోణం లేదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి జరగలేదని చంద్రబాబు నాయుడు నిరూపించుకోవాలని, వస్తున్న ఆరోపణలపై బాధ్యతాయుతమైన ..మిగతా 2లో

బాబు అరెస్ట్

నా బాధ చెప్పుకోవడానికి దుర్గమ్మ దగ్గరికొచ్చాను

అమరావతి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుపై ఆయన సతీమణి నారా భువనేశ్వరి స్పందించారు. విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. 'నా భర్తను రక్షించాలని, ఆయనకు మనోధైర్యం ఇవ్వాలని దుర్గమ్మను కోరా. చంద్రబాబు రాష్ట్ర ప్రజల బాగు కోసం పోరాటం చేస్తున్నారు. ఒక బిడ్డకు మనసు బాగాలేనప్పుడు తల్లిదండ్రుల వద్దకు వెళ్తారు. అందుకే నా బాధ చెప్పుకోవడానికే అమ్మవారి దగ్గరకు వచ్చా. చంద్రబాబు పోరాటం ప్రజల స్వేచ్ఛ కోసం. చేయి చేయి కలిపి ప్రజలంతా ఏకమవ్వాలి'' అని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. ఆమెతో పాటు కనకదుర్గమ్మను దర్శించుకున్న నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ.. ''అందరి ఆశీస్సులు మా కుటుంబానికి కావాలి. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. రాత్రికి రాత్రే చంద్రబాబును అరెస్టు చేయడం అన్యాయం. చంద్రబాబు తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం శ్రమిస్తున్నారు. ఏపీని వదిలేసి ముఖ్యమంత్రి విదేశాల్లో తిరుగుతున్నాడు. అది మన దౌర్భాగ్యం. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలుపుదాం'' అని అన్నారు. మరోవైపు పల్నాడు జిల్లా చిలకలూరిపేట హైవే వద్ద పాత్రికేయులు ఆందోళనకు దిగారు. టీడీపీ అధినేత చంద్రబాబు తరలింపును కవరేజ్ చేస్తున్న పాత్రికేయులపై ఎస్పీ రవిశంకర్‌రెడ్డి లాఠీఛార్జికి నిరసనగా ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మాజీ సీఎం చంద్రబాబు అరెస్టుతో చిలకలూరిపేటలో తీవ్ర ఉద్రిక్తత కొనసాగింది. జాతీయ రహదారిపై టీడీపీ నేతలు రాస్తారోకో చేపట్టారు. టీడీపీ అధినేత చంద్రబాబును తీసుకెళ్తున్న కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో వేలాదిగా ప్రజలు తరలిరాగా.. జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున మహిళలు బైఠాయించారు. దీంతో చంద్రబాబును తరలిస్తున్న వాహన శ్రేణి అరగంట పాటు నిలిచిపోయింది. రహదారిపై బైఠాయించిన టీడీపీ కార్యకర్తలు, మహిళలను చెదరగొట్టే ప్రయత్నంలో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఈ క్రమంలో పలువురు కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారు. ఈటీవీ విలేకరి చంద్ర మల్లికార్జునను పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి లాఠీతో బాదారు. మరోవైపు ఒంగోలులోనూ ఈటీవీ కెమెరామెన్ శ్రీనివాస్‌పై కనిగిరి డీఎస్పీ దౌర్జన్యం చేశారు. దృశ్యాలు తీస్తున్న కెమెరామెన్‌ను బలంగా తోసేయడంతో కాలికి గాయమైంది.

చంద్రబాబు అరెస్ట్ సరికాదు

- అరెస్టును ఖండించిన పురంధేశ్వరి

అమరావతి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును బిజెపి ఖండించింది. సరైన నోటీసు ఇవ్వకుండా, ఎఫ్ఐఆర్‌లో పేరు పెట్టకుండా అరెస్టు ఎలా చేస్తారని బిజెపి ఎపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరణ తీసుకోకుండా, విధానాలు అనుసరించకుండా అరెస్టు సరికాదని ఆమె దుయ్యబట్టారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు నాయుడు పాత్ర ఉందని ఆయనను నంద్యాలలో సిఐడి అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని సీఐడీ పోలీసులు శనివారం ఉదయం అరెస్ట్ చేయడాన్ని ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్రంగా ఖండించారు. ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరు లేదని, అయినా ఆయనను అరెస్ట్ చేయడం అన్యాయమని చెప్పారు. ఆయనను సరైన నోటీసు లేకుండా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వివరణ తీసుకోకుండా, విధానాలను అనుసరించకుండా అరెస్ట్ చేయడాన్ని గట్టిగా ప్రశ్నించారు. ఆయనను అరెస్ట్ చేయడం సరికాదన్నారు.

చంద్రబాబు అరెస్ట్‌లో రాజకీయం లేదు

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయ నాయకుడిగా హుందాగా వివరణ ఇవ్వాలని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. వాస్తవాలను ప్రభుత్వం తరపున ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని చెప్పుకొచ్చారు. చంద్రబాబు అరెస్టుపై తాడేపల్లిలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన సజ్జల.. స్కామ్‌లో బాబు ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయని చెప్పారు. ఎఫ్ఐఆర్ లో పేరు లేకపోయినా అరెస్టు చేస్తున్నారని అనడం సరైంది కాదన్నారు. ప్రాథమిక రిపోర్టులో లేనంత మాత్రాన అరెస్టు చేయకుండా ఉండరని చెప్పారు. 2017, 2018లో రూ.371 కోట్లలో రూ.240 కోట్లు దారి మళ్లించినట్లు ఆరోపణలు వచ్చాయని వెల్లడించారు. షెల్ కంపెనీల ద్వారా ఇదంతా జరిగిందని అన్నారు. అరెస్టు పై ముందే చంద్రబాబు మాట్లాడటం దేనికి నిదర్శనమని సజ్జల ప్రశ్నించారు. ఆరోపణలు ఉన్న వ్యక్తిని అరెస్టు చేసి దర్యాప్తు చేయడం సర్వసాధారణమని చెప్పుకొచ్చారు. వాస్తవాలను ప్రభుత్వం తరపున ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని, అసలు విషయం చెప్పకుండా టీడీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. 9.12.21న ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదైందని గుర్తు చేశారు. సీఐడీకి చెందిన సిట్ దర్యాప్తు చేస్తోందని తెలిపారు. స్కామ్ లో బాబు ప్రమేయం ఉన్నట్లు ఆధారాలున్నాయన్న సజ్జల.. స్కామ్ లో దర్యాప్తు జరుగుతోందని, ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని స్పష్టం చేశారు. స్కామ్ గురించి సీఐడీ ఎంటర్ కాకముందే జాతీయ దర్యాప్తు సంస్థలు అప్రమత్తం చేశాయని గుర్తు చేశారు. విచారణలో ఎలాంటి కక్ష సాధింపు లేదన్నారు. కక్ష సాధింపు చర్యలు బాబుకు అలవాటేనని, అదే జగన్ కు ఆపాదించాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. టీడీపీ శ్రేణులు అశాంతి రేపే అవకాశం ఉంది కాబట్టే పలు ప్రాంతాల్లో బస్సులను డిపోలకే పరిమితం చేసినట్లు చెప్పారు. బాధ్యతాయుతమైన రాజకీయనాయకులైతే.. హుందాగా జవాబు ఇవ్వాలని, వివరణ ఇవ్వాలని సూచించారు.

రాష్ట్రంలో అరాచక పాలన

(మొదటిపేజీ తరువాయి)

కేసులు నమోదు చేసి, అన్యాయంగా జైళ్లలో పెట్టారని దుయ్యబట్టారు. ఇప్పుడు నంద్యాలలో చంద్రబాబును అరెస్ట్ చేసిన సంఘటన కూడా అలాంటిదేనని విమర్శించారు. చంద్రబాబు అరెస్ట్‌ను జనసేన సంపూర్ణంగా ఖండిస్తోందని పవన్ చెప్పారు. ప్రముఖ దర్శకులు కె.రాఘవేంద్రరావు సైతం స్పందించారు. చంద్రబాబు అరెస్ట్‌తో ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందన్నారు. ఒక విజనరీ లీడర్ అయినటువంటి నారా చంద్ర బాబు నాయుడుని అరెస్ట్ చేసిన విధానం అప్రజాస్వామికమన్నారు. ఏపీలో ఉన్నఅంబేద్కర్ విగ్రహాలన్నీ కూడా తాను రాసిన రాజ్యాంగం చచ్చిపోతున్నందుకు బాధ పడుతున్నాయని కె.రాఘవేంద్రరావు పేర్కొన్నారు.

న్యాయం గెలుస్తుంది.. చట్టాన్ని గౌరవిద్దాం

అమరావతి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): ఉద్రిక్త పరిస్థితుల మధ్య టీడీపీ అధినేత చంద్రబాబును నంద్యాల నుంచి విజయవాడ తీసుకొస్తున్నారు. ఈక్రమంలో దారి పొడవునా టీడీపీ కార్యకర్తలు చంద్రబాబు కాన్వాయ్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. ఈక్రమంలో మంగళగిరి సమీపంలో జాతీయ రహదారిపై టీడీపీ శ్రేణులు టైర్లు తగులబెట్టి నిరసన తెలిపారు. దీంతో కాజ టోల్‌గేట్ వద్ద చంద్రబాబు కాన్వాయ్ నిలిచిపోయింది. పోలీసుల లాఠీ ఛార్జిని లెక్క చేయకుండా కార్యకర్తలు పెద్ద ఎత్తున మోహరించారు. ఈక్రమంలో చంద్రబాబు జోక్యం చేసుకుని కార్యకర్తలకు సర్దిచెప్పారు. సంయమనం పాటించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. న్యాయం గెలుస్తుంది.. చట్టాన్ని గౌరవిద్దామని కార్యకర్తలను కోరారు. చంద్రబాబు విజ్ఞప్తి చేయడంతో కార్యకర్తలు వెనక్కి తగ్గారు. దీంతో వాహన శ్రేణి ముందుకు కదిలింది. గుంటూరు నుంచి వేలాది మంది టీడీపీ కార్యకర్తలు ద్విచక్రవాహనాలు, కార్లలో చంద్రబాబు కాన్వాయ్‌ను అనుసరిస్తున్నారు.అంతకు ముందు చిలకలూరిపేట వద్ద జాతీయ రహదారిపై టీడీపీ నేతల రాస్తారోకోతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో వేలాదిగా ప్రజలు తరలిరాగా.. జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున మహిళలు బైఠాయించారు. దీంతో చంద్రబాబును తరలిస్తున్న వాహన శ్రేణి అరగంట పాటు నిలిచిపోయింది. స్పందించిన చంద్రబాబు వెంటనే వాహనం దిగివచ్చి దారి ఇవ్వాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ.. తొలుత కార్యకర్తలు పట్టువీడలేదు. దీంతో కాన్వాయ్ అక్కడే నిలిచిపోయింది. కాసేపటి తర్వాత చంద్రబాబు మరోసారి విజ్ఞప్తి చేయడంతో కార్యకర్తలు శాంతించారు. దీంతో కాన్వాయ్ అక్కడి నుంచి ముందుకు కదిలింది. నంద్యాల నుంచి తీసుకొచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబును తాడేపల్లిలోని కుంచనపల్లి సిట్ కార్యాలయానికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం ఆయన్ను విజయవాడలోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నారు.

(మొదటిపేజీ తరువాయి)

నాహక్కులు ఎందుకు ఉల్లంఘిస్తున్నారని ప్రశ్నించారు. నేను తప్పు చేస్తే నడిరోడ్డులో ఉరేయండి అని అన్నారు. ఏ చట్టప్రకారం నన్ను అరెస్టు చేస్తారు చంద్రబాబు ప్రశ్నించారు. ప్రాథమిక ఆధారాలు లేకుండా ఎలా అదుపులోకి తీసుకుంటారని గట్టిగానే ప్రశ్నించారు. అయితే హైకోర్టుకు ప్రాథమిక ఆధారాలు ఇచ్చామని పోలీసులు తెలిపారు. మరోవైపు చంద్రబాబు తరపున న్యాయవాదులు పోలీసులతో వాదించారు. ఆధారాలు చూపించాలని అడిగారు. రిమాండ్ రిపోర్టులో అన్నీ ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఎఫ్ఐఆర్ ఇస్తామన్నారు. అయితే ప్రాథమిక ఆధారాలు చూపించాల్సిందేనని న్యాయవాదులు పట్టుబట్టారు. సూపర్‌వైజర్ ఆఫీసర్ రావాల్సిన అధికారం ఏముందని చంద్రబాబు పోలీసులను ప్రశ్నించారు. మరోవైపు మీడియాను పోలీసులు దూరంగా పంపించివేశారు. పోలీసులతో న్యాయవాదులు చర్చించారు. అరెస్టు పత్రాలను వారు పరిశీలించారు. అయితే కొన్ని గంటల్లో అన్ని పత్రాలు ఇస్తామని పోలీసులు తెలిపారు. ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరు లేదని న్యాయవాదులు ప్రశ్నించారు. ఎఫ్ఐఆర్ పేరు లేకుండా ఎలా అరెస్టు చేస్తారని ఈ సందర్భంగా టీడీపీ అధినేత పోలీసులను ప్రశ్నించారు. తనని అరెస్టు చేసే ముందు ఆ పత్రాలను ఇవ్వాలని అన్నారు. అయితే అరెస్టు చేశాక తగిన పత్రాలు ఇస్తామని పోలీసులు పేర్కొన్నారు. దేని గురించి అరెస్టు చేస్తారనే అడిగే హక్కు సామాన్యులకు కూడా ఉందని చంద్రబాబు అన్నారు. అరెస్టు నోటీసులు ఇచ్చామని పోలీసులు చెబుతున్నారు. డీకే బసు కేసు ప్రకారం వ్యవహరించామని పోలీసులు చెబుతున్నారు. 24 గంటల్లో అరెస్టుకు కారణాలతో కూడిన పత్రాలు ఇస్తామని పోలీసులు చెప్పారు. అంతకుముందు చంద్రబాబు బస చేసిన ఆర్.కె.ఫంక్షన్ హాల్ వద్ద తీవ్ర ఉత్కంఠ నెలకొంది. నంద్యాల జిల్లా పర్యటనలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అరెస్టు చేస్తారని పుకార్లు రావడంతో నంద్యాల, కర్నూలు జిల్లాల ముఖ్యనాయకులు చంద్రబాబు బసచేసిన నంద్యాల ఆర్‌కె ఫంక్షన్‌హాలుకు చేరుకున్నారు. ఇటీవల ఆయనకు ఐటి నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో తనను అరెస్టు చేసే అవకాశం ఉందని చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. శుక్రవారం నంద్యాల పర్యటనలో ఉన్న చంద్రబాబు బహిరంగసభ అనంతరం ఆరెకె ఫంక్షన్‌హాలులో బసచేస్తున్నారు. ఈ వార్త తెలిసిన నాయకులు, మీడియా ప్రతినిధులు అంతా అక్కడే ఉన్నారు. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, టీడీపీ కర్నూలు, నంద్యాల జిల్లాల ముఖ్య నాయకులు వచ్చారు. తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో అరెస్టు చేస్తారనే సమాచారం వచ్చిందని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మ్లలెల రాజశేఖర్‌గౌడ్ మీడియా తో మాట్లాడు తూ చెప్పారు. మానాయకుడిని అరెస్టు చేస్తే ఊరుకోమని తామంతా అడ్డుకుంటామని ఆయన తెలిపారు. అవినీతిపరుడైన వైఎస్.జగన్‌ను అరెస్టు చేస్తే అడ్డుకున్నారని మా నాయకుడిని అరెస్టు చేస్తే తామెలా ఊరుకుంటామని అన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్‌లో రూ.550 కోట్ల స్కామ్

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాన నిందితుడు చంద్రబాబునాయుడే అని తేలిందన్నారు. అన్ని లావాదేవవీలు చంద్ర బాబుకు తెలిసే జరిగినట్లు చెప్పారు. అ లాగే ఈ స్కామ్‌కు సంబంధించి కీలక డాక్యుమెంట్లు మాయం చేశా రని ఆరోపించారని తెలిపారు. ఈడీ, జీఎస్‌టీ ఏజెన్సీలు కూడా ఈ స్కాంపై దర్యాప్తు చేశాయన్నారు. అంతేగాక ఈ స్కామ్‌లో నైల్ బెనిఫి షరీ కూడా చంద్రబాబే అని, న్యాయ పరంగా అన్ని చర్యలు తీసుకునే అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. అందుకే చంద్రబాబును కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. నిధుల దారి మళ్లింపు నకు సంబంధించి చంద్రబాబును ప్రశ్నించాల్సి ఉందన్నారు. 2014 జూలై నాటికి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కార్పొరేషన్ ఏర్పాటుకు ముందే డిజైన్ టెక్‌తో ఒప్పందం కుదిరిందన్నారు. క్యాబినెట్ ఆమోదం లేకుండా కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సంస్థ బాధ్యతలు గంట సుబ్బారావు అప్పగి స్తూ ఏకంగా నాలుగు పదవులు కట్టబెట్టారని చెప్పారు. లోకేష్ పాత్ర తో పాటు ఇతరుల పాత్ర ఎంతవరకు ఉందనే దానిపై విచారణ చేస్తా మన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై ఏపీ సీఐడీ డీజీ సంజయ్ స్పందించారు. చంద్రబాబు అరెస్ట్‌కు సంబంధిం చిన వివరాలను ఆయన మీడియా సమావేశంలో వెల్లడించారు. స్కిల్ డెవ లప్‌మెంట్ స్కామ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న చంద్ర బాబ ును ఈరోజు ఉదయం 6 గంటలకు నంద్యాలలో ఆర్కే ఫంక్షన్ హాల్ నుంచి సీఐడీ బృందం అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఏపీ స్కిల్ డెవలప్ మెంట్‌లో రూ.550 కోట్ల స్కామ్ జరిగిందని చెప్పారు. ప్రభు త్వానికి రూ.371కోట్ల నష్టం వచ్చిందని తెలిపారు. నకిలీ ఇన్‌వాయి స్‌ల ద్వా రా షెల్ కంపెనీలకు నిధులు మళ్లించారని తెలిపారు. చంద్రబాబుకు అన్ని లావాదేవీల గురించి తెలుసునన్నారు. ఈ కేసుకు సంబంధించి కీలక పత్రాలను మాయం చేశారని.. ఈ స్కామ్‌లో బెనిఫిషియరీ కూ డా చంద్రబాబేనన్నారు. ఈ కేసు దర్యాప్తులో చంద్రబాబు నాయుడే ప్రధాన నిందుతుడని తేలిందని చెప్పారు. చంద్రబాబును కస్టోడియల్ ఇంటరాగేషన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఈడీ, జీఎస్టీలు కూడా ఇప్పటికే ఈ కేసును విచారించాయని తెలిపారు. ఈ కేసులో నారా లోకేశ్‌ను కూడా ప్రశ్నించాల్సి ఉందని చెప్పారు. నిధులు కాజేసేందుకే స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. కేబినెట్ ఆమోదం లేకుండానే కార్పొరేష న్‌ను ఏర్పాటు చేశారని చెప్పారు. గంటా సుబ్బారావును కార్పొరేషన్ ఎండీ, సీఈవో గా నియమించారని తెలిపారు. ఆయనకు నాలుగు పదవులు కట్టబె ట్టారన్నారు. ఈడీ, జీఎస్టీ సంస్థలు కూడా దీనిపై విచారణ జరిపాయని చెప్పారు. నకిలీ ఇన్ వాయిస్‌ల ఆధారంగా నగదు బదిలీ చేశారని తెలిపారు. న్యాయ పరంగా అన్ని చర్యలు తీసుకునే చంద్రబాబును అరెస్ట్ చేశామని తెలిపారు. అన్ని వివరాలు బయటకు రావాలంటే చంద్రబాబును అరెస్ట్ చేయడం తప్పదన్నారు. ఈ కేసులోని ఇతర నిందితులు దుబాయ్, యూఎస్‌లలో ఉన్నారని.. వారిని అక్కడి నుం చి తీసుకురావడానికి ఆయా దేశాలకు అధికారులు వెళ్తారని చెప్పారు.

బాబు అరెస్ట్‌తో భగ్గుమన్న టీడీపీ శ్రేణులు



విజయవాడ, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): టీడీపీ అధినేత చం ద్రబాబు అరెస్ట్‌పై ఏపీ అట్టుడుకుతోంది. ఎక్కడికక్కడ ఆందోళనలకు దిగారు. సీఎం జగన్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. వైసిపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రజాస్వామ్య వాదులంతా చంద్ర బాబు అరెస్ట్‌పై స్పందిస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబును నం ద్యాలలో ఈ ఉదయం 6 గంటలకు పోలీసులు అరెస్ట్ చేయడంపై రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఆయనను అదుపులోకి తీసుకుని రోడ్డు మార్గంలో విజయవా డకు తరలించారు. తమ అధినేతలు అరెస్ట్ చేసిన నేపథ్యంలో టీడీపీ శ్రేణులు ఎక్కడికక్కడ ఆందోళన కార్యక్రమాలను చేపట్టాయి. ఆందోళ న కారులను పోలీసులు కూడా ఎక్కడికక్కడే అరెస్ట్ చేసారు. తెలుగుదే శంనేతలను గృహనిర్బంధం చేశారు. మరోవైపు చంద్రబాబును తరలిస్తున్న రోడ్డు మార్గంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు నిరసనలకు దిగారు. ఈ నేపథ్యంలో, చంద్రబాబు కాన్వాయ్ రూటును పోలీసులు మార్చారు. పొదిలి నుంచి ఒంగోలు వైపు కాన్వారుని మళ్లించారు. గుంటూరు మీదుగా విజయవాడకు తరలించేలా ఏర్పాటు చేశారు. చంద్రబాబు నాయుడును నంద్యాలలో శనివారం ఉదయం పోలీసులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో కోనసీమలో స్థానిక కపిలేశ్వరపురం రోడ్డులోని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆందోళనకు దిగారు. దీంతో పట్టణ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎమ్మెల్యే వేగుళ్ళతోపాటు మరో 21 మంది టీడీపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కలవపుఖ్వి సెంటర్ తదితరచోట్ల పోలీసులు మోహరించారు. ఇదిలా ఉండగా టీడీపీ పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా బంద్ పాటించాలని టీడీపీ నాయకులు పిలుపు నిచ్చారు. తెలుగు దేశం పార్టీ ఎంపీ కేశినేని నాని కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని సీఐడీ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. చంద్రబాబును రాజకీయ కక్షతోనే అరెస్ట్ చేశారని, వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. కేశినేని నాని ప్రధాన మంత్రి కార్యాలయానికి కూడా ఓ ట్వీట్ చేశారు. చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్ట్ చేశారని తెలిపారు. ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, న్యాయాన్ని బలపరచాలని కోరారు. చంద్రబాబు నాయుడికి న్యాయం జరగాలని, ప్రజాస్వామ్యం చాలా విలువైనదని తెలిపారు. చంద్రబాబు దశాబ్దాల తరబడి అంకితభావంతో దేశానికి సేవలందిస్తున్నారని తెలిపారు. స్వచ్ఛమైన పాలన కోసం, అభివృద్ధి కోసం ఆయన అంకిత భావంతో చేసిన కృషిని ఇష్టపడే ప్రజలంతా ఆయన అరెస్ట్‌తో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు.

ఇది రాజకీయ కుట్ర

- బాబు అరెస్ట్ ప్రజాస్వామ్యానికి చీకటిరోజు
- వైసిపి మూల్యం చెల్లించుకోక తప్పదు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ పంచుమర్తి అనూరాధ

అమరావతి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): టీడీపీ చీఫ్ చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్ట్ ప్రజాస్వామ్యానికి చీకటి రోజని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ కుట్రతో అరెస్ట్ చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. చంద్రబాబు అరెస్ట్‌తో వైసీపీకి కాలం చెల్లిందని వ్యాఖ్యలు చేశారు. దీనికి వైసిపి మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అరెస్ట్ చేసింది చంద్రబాబును కాదు, ప్రజాస్వామ్యాన్ని, ఒక విజన్‌ను అని అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్‌లో అవినీతి జరిగిందన్నది వైసీపీ అబద్ధపు ప్రచారం మాత్రమే అని తెలిపారు. ఏపీతో పాటు తెలంగాణ, గుజరాత్ సహా మొత్తం 8 రాష్ట్ర ప్రభుత్వాలతో సిమెన్స్ కంపెనీ ఒప్పందం కుదుర్చుకుందన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ పనితీరు బాగుందని గతంలో వైసీపీ ప్రభుత్వమే అభినందన పత్రం అందజేయలేదా అని ప్రశ్నించారు. కేవలం కక్షతో అక్రమ కేసులతో అరెస్టులు చేశారని, ఇందులో ఎలాంటి అక్రమాలు లేవని హైకోర్టు చెప్పిందన్నారు. తమ నాయకుడిని అక్రమ అరెస్టు చేస్తే చూస్తూ ఊరుకుంటామా అని అన్నారు. వైసీపీ అవినీతి, అక్రమాల్ని కప్పి పుచ్చుకునేందుకే అక్రమ అరెస్టు అని మండిపడ్డారు. గతంలో చంద్రబాబు నాయుడుపై వైఎస్సార్ 26 ఎంక్వైరీలు వేసి ఏం సాధించారని నిలదీశారు. వచ్చే ఎన్నికల్లో 175కు 175 సీట్లు టీడీపీ గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే వీళ్ల సంగతి తేలుస్తామన్నారు. వైసీపీ నేతలకు స్టబెట్ తెలిస్తే మాట్లాడండి, లేకుంటే నోరు మూసుకోవాలన్నారు. తమ నాయకుడిని నోటికొచ్చినట్టు మాట్లాడితే సహించమని పంచుమర్తి అనురాధ హెచ్చరించారు.

పిచ్చోడు లండన్‌కు.. మంచోడు జైలుకు

(మొదటిపేజీ తరువాయి)

ట్వీట్ చేశారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేదని.. ఎందుకు అరెస్టో తెలి యదని.. ఇదే రాజారెడ్డి రాజ్యాంగమని.. నారా లోకేష్ తెలిపారు. 'పిచ్చోడు లండన్‌కి... మంచోడు జైలుకి... ఇది కదా రాజారెడ్డి రా జ్యాంగం. ఎఫ్ఐఆర్‌లో పేరు లేదు.. ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో తెలియదు.. మిగిలేది కేవలం లండన్ పిచ్చోడి కళ్లలో ఆనందం. ను వ్వు తల కిందులుగా తపస్సు చేసినా చంద్రుడిపై అవినీతి మచ్చ వెయ్యడం సాధ్యం కాదు సైకో జగన్' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. మరోవైపు పాదలాడ యువగళం క్యాంప్ సైట్ వద్ద నారా లోకేష్‌ను రాజోలు సీఐ గోవిందరాజు అడ్డుకున్నారు. సీఐతో లోకేష్ వాగ్వాదా నికి దిగారు. ఏ విధమైన నోటీస్ ఇవ్వకుండా ఎలా అడ్డుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తండ్రిని చూసేందుకు వెళ్ళే హక్కు తనకు లేదా అని ప్రశ్నించారు. దీంతో నేలపై బైఠాయించి లోకేష్ నిరసనకు దిగారు. ఈ క్రమంలోనే పాదలాడ యువగళం క్యాంప్ సైట్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎలాంటి నోటీసులు లేకుండా పోలీసులు హైడ్రామా చేస్తున్నారు. అదేమని అడిగితే డీఎస్పీ వస్తు న్నారని చెబుతున్నారు. లోకేష్ వద్దకు కనీసం మీడియాను సైతం రాకుండా అడ్డుకుంటున్నారు. వస్తే అరెస్టు చేయాలని పోలీసులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. తన తండ్రిని చూడడానికి తాను వెళ్ళ కూడదా అని పోలీసులను లోకేష్ నిలదీస్తే.. సమాధానం చెప్పలేక నీళ్లు నములుతున్నారు. తన వెంట నాయకులు ఎవరు రావడం లేదని.. కుటుంబ సభ్యుడిగా తాను ఒక్కడినే వెళ్తున్నానని.. అడ్డుకు నే హక్కు మీకు ఎవరు ఇచ్చారని లోకేష్ ప్రశ్నించారు. తన తండ్రిని చూసేందుకు వెళతానని ఆయన గట్టిగా పట్టుబడుతున్నప్పటికీ, ఆయనను పోలీసులు తీవ్రంగా నిరోధిస్తున్నారు. యువగళం పాద యాత్ర చేస్తున్న లోకేశ్ రాజోలులో రోడ్డుపై బైఠాయించారు.

అక్రమ అరెస్టు కాదు.. అనివార్యమైన అరెస్టు

అమరావతి, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ పై మంత్రి అంబటి రాంబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. సీనియర్ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు కావటం దురదష్టకరమని విమర్శించారు. ఇది అక్రమ అరె స్టు కాదు.. అనివార్యమైన అరెస్టు అన్నారు. కక్షసాధింపు చర్య అని టీడీపీ నేతలు ప్రచారం చేస్తున్నారని.. అనేక కుంభకోణాల్లో సూత్ర దారి చంద్రబాబు అని ఆరోపించారు. వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మంత్రి అంబటి దుయ్యబట్టారు. నేరాలకు పాల్పడే వారు ఏ స్థాయిలో ఉన్నా అరెస్టు చేయటం, కోర్టులో ప్రవేశ పెట్టడం చట్టం ప్రకారం అవసరమని తెలిపారు. చంద్రబాబును అరెస్టు చేయకపోతే రాజ్యాంగాన్ని పూర్తిగా అమలుచేయనట్లు అవు తుందన్నారు. అమరావతిలో అసైన్డ్ భూములు, ఫైబర్ నెట్, ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్ మెంట్‌లో మార్పు వంటి అనేక కుంభకోణాలు చంద్రబాబు చేశారని మంత్రి అంబటి మండిపడ్డారు. ఈడీ,

లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ చేసుకోవచ్చు

● ఒకటవ అదనపు జిల్లా జడ్జి రమేష్

చిత్తూరు, సెప్టెంబర్ 9,మనం న్యూస్ : సత్వర న్యాయం,సమ న్యాయం ఉచితంగా లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ చేసుకోవచ్చునని ఒకటవ అదనపు జిల్లా జడ్జి రమేష్ పేర్కొన్నారు.శనివారం ఏస్టేట్ లో ఉన్న జిల్లా కోర్టు నందు ఇంచార్జి జిల్లా జడ్జి ఎస్.శ్రీదేవి,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్ లతో కలసి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం,సమాన న్యాయం,ఉచితంగా న్యాయం పొందవచ్చునని తెలిపారు.లోక్ అదాలత్ లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల కక్షదారుల కోర్టుల చుట్టూ తిరిగే అవసరము ఉండదని, సమయం, డబ్బు ఆధావుతుందని కక్షదారులు స్నేహ పూర్వకంగా కేసులు రాజీ చే

సుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్ మాట్లాడుతూ కేసుల కు సంబంధించి కోర్టుకు ప్రత్యక్షంగా హాజరు కాలేని వారికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైయే అవకాశం సుప్రీంకోర్టు కక్షదారుల కు కల్పించిందని ఈ అవకాశాన్ని కక్షలదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా 35 బెంచ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని (జిల్లా కోర్టు నందు 6 బెంచ్ లు)ద్వారా సుమారుగా వివిధ రకాల 10 వేల కేసులు రాజీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.చిత్తూరు జిల్లాలో ఎక్కువ కేసులు రాజీ చేసి రాష్ట్రం లోనే జిల్లాను మొదటి స్థానం లో నింపడానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు సహకరించాలని చూచించారు. లోక్ అదాలత్ లో పాల్గొనే కక్షదారులకు త్రాగునీరు, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో బ్యాంక్స్,మెడికల్,మాదకద్రవ్యాలు, కా

ర్మిక శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా జడ్జీలు, న్యాయ వాదులు పరిశీలించారు.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల బాలికలు ప్రదర్శించిన గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ నాటకం న్యాయమూర్తులు, న్యాయవాదులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలోబెంచ్ - 1.శ్రీమతి ఎస్. శ్రీదేవి, 8వ అదనపు జిల్లా జడ్జి, జి. సాంబశివుడు,.శ్రీమతి నా.న్యా.వెన్నెల, అదనపుసీనియర్ సివిల్ జడ్జి,న్యా. రేడ్డెప్ప రెడ్డి. న్యాయవాది, .శ్రీ ఎస్. శ్రీనివాస్, 3వ అదనపు1వ తరగతి మేజిస్ట్రేట్, శ్రీ సునీల్ రెడ్డి, న్యాయవాది, బెంచ్-4.శ్రీమతి మాధవి, 1 అదనపు జూనియర్ సివిల్ జడ్జి. వై.శివయ్య, న్యాయ వాదీ.బెంచ్ - 5 షాక్ బాబజాన్, 4వ అద నపు జూనియర్ సివిల్ జడ్జి, . సతీష్, న్యాయవాది, బెంచ్ - 6..డి. ఉమా దేవి,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సురేష్ సింగ్ న్యాయవాది, న్యాయమూర్తి శ్రీనివాస్ మూర్తి, బార్ అధ్యక్షుడు రాజేంద్ర రెడ్డి, న్యాయ వాదులు కక్షదారులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుపై విపక్షాల తీరు శోచనీయం

తిరుపతి, సెప్టెంబర్ 9, మనం న్యూస్: పలు అనినీతి, ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని సమగ్ర దర్యాప్తులో తేలిన కారణంగానే ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడిని సిఐడి పోలీసులు నంద్యాలలో అరెస్టు చేశారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ కక్ష సాధింపు ఏమీ లేదని తిరుపతి జిల్లా వైయస్సార్సీపీ లీగల్ సెల్ అధ్యక్షులు టి. మునిబాల సుబ్రమణ్యం (దొరబాబు) స్పష్టం చేశారు. చంద్రబాబు అరెస్టు విషయంలో విపక్షాలు రాద్ధాంతం చేయడం విడ్డూరంగా వుంది. ఈ కుంభకోణం ఇప్పటిదికాదు. జనవరి 2015 - 2018 మార్చి మాసాలా మధ్య జరిగింది. డిసెంబర్ 2021లోనే క్రైమ్ నెంబర్ 29/2021 కేసుని సిఐడి పోలీసులు నమోదు చేసారని దొరబాబు వివరించారు. ఇద్దరు ఐఏఎస్ అధికారులు సిఆర్ పీసి లోని సెక్షన్ 164 కింద మేజిస్ట్రేట్ కు ఇచ్చిన వాఙ్మూలంలో అడ్వాన్సుగా నిధుల విడుదలకు ప్రధాన కారకులు చంద్రబాబు నాయుడని వారి స్టేట్మెంట్లలో చెప్పారని దొరబాబు పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన కుట్రదారుడు చంద్రబాబే. ఇప్పటికే ఈ కేసులో 8 మందిని పోలీసులు అరెస్టు చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు అరెస్టు న్యాయబద్ధం. ఈ విషయంలో విపక్షాల తీరు హేయనీయమని దొరబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అరెస్టుతో వెల్లువెత్తిన నిరసన సెగలు

రేణిగుంట, సెప్టెంబర్ 9, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూరేణి గుంట రమణ విలాస్ సర్కిల్ వద్ద నిరసన తెలుపుతున్న మండల నాయకులు కార్యకర్తలుభారీ ఎత్తున చేరుకొనీ నిరసన తెలియజేయడంతో అరెస్ట్ చేసిన రేణిగుంట అర్బన్ పోలీస్ లు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసే నేపథ్యంలోతెలుగుదేశం పార్టీ నాయకుల పోలీసుల మధ్య తోపులాట వాగ్వాదం చోటుచేసుకుంది ఉద్రిక్తత ఎక్కువ అవ్వడంతో టిడిపి కార్యకర్తలను రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్కు తరలించిన వైన్యంకార్యకర్తలను మండల నాయకులను రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ తరలించడంతో భారీ ఎత్తున తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు తిరుపతి పార్లమెంటు యువత అధ్యక్షులు, కృష్ణ యాదవ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మధు,మండల నాయకులు చంద్రా రెడ్డి, మునస్వామి నాయుడు, భాస్కర్ రెడ్డి, గజేందర్ రెడ్డి , నాగరాజు రెడ్డి, నాదముని, తుకివకం భాస్కర్ యాదవ్,

చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండించిన జనసేన

● రాష్ట్రంలో ప్రతిపక్షాల నోరు నొక్కి జగన్ రాజకీయం చేస్తున్నాడు

● వైసీపీకి కౌన్ డౌన్ మొదలైంది, ప్రతి విషయం నోట్ చేసుకుంటున్నాం

● రాబోయేది మా ప్రభుత్వమే కిరణ్ రాయల్

తిరుపతి, సెప్టెంబర్ 9, మనం న్యూస్: పరిపాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలో ప్రతిపక్షాల నోరు నొక్కి జగన్ రాజకీయం చేస్తున్నారని, వైసీపీ కి కౌన్ డౌన్ మొదలైంది, ప్రతి విషయం నోట్ చేసుకుంటున్నామని, వైసీపీ తగిన మూల్యం చెల్లించక తప్పదఅని ప్రజల సొమ్ముతో లండన్ లో జగన్ విహారయాత్రలు చేస్తున్నాడని, జగన్ అండ్ టీం త్వరలోనే జైలుకు పోయే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అని, రాబోయేది మా ప్రభుత్వమెనని, ఈనెల11వ తేదీ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు కాబోతున్న తరుణంలో ఇప్పుడు రాష్ట్ర ప్రజలను జగన్ డైవర్షన్ చేస్తున్నాడని, ఏపీ లో గత నాలుగున్నర సంవత్సరాలుగా ఇదే డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని, చేతగాని చెత్త ముఖ్యమంత్రి జగన్ అని శనివారం కిరణ్ రాయల్ తిరుపతి ప్రెస్ క్లబ్ లో నగర అధ్యక్షుడు రాజారెడ్డి, రాజమోహన్, రాజేష్ ఆచారి, నాగరాజు, రమేష్, హిమవంత్, ఆది తదితరులతో కలిసి చంద్రబాబు నాయుడు అరెస్టును జనసేన తరపన తీవ్రంగా ఖండించారు.

మాజీ ముఖ్యమంత్రి అరెస్టు సందర్భంగా టిడిపి నాయకుల భారీ కొవ్వొత్తుల ర్యాలీ

బంగారుపాలెం, సెప్టెంబర్ 9, మనం న్యూస్ : నారా చంద్రబాబు నాయుడు నంద్యాలలో సిబి డి పోలీసులు అరెస్ట్ చేసే సందర్భముగా బంగారుపాళ్యం మండలంలోని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్ పి జయ ప్రకాష్ పార్టీ నాయకుల వారి ఆధ్వర్యంలో శనివారం బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మీదగా రాత్రి 7 గంటల ప్రాంతంలో భారీ కొవ్వూరు ర్యాలీ నిర్వహించారు.ఇందులో భాగముగా అన్యాయంగా చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయడము బాధాకరంగా ఉందని తెలుగుదేశం పార్టీనాయకులు కార్యకర్తలు మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జనార్దన్ గౌడ్. మాజీ మార్కెట్ చైర్మన్ జై చంద్ర నాయుడు. వై సర్పంచి లోకనాథ నాయుడు. మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు.రఘు.తెలుగు యువత రమేష్. పలువు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయడం దారుణం

బంగారుపాలెం, సెప్టెంబర్ 9, మనం న్యూస్: మండలం నాయకులు నిరసన ర్యాలీ. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల.. బంగారుపాళ్యం సెప్టెంబర్ 9 మనం న్యూస్ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ని శనివారం ఉదయం 5 గంటలకు తెల్లవారుజామున సీబీఐ చుట్టుముట్టి ఉందని తెలుగుదేశం పార్టీ కార్యాలయం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ పి జయప్రకాష్. పార్టీ నాయకులు శనివారం 12 గంటల వరకు నల్ల బ్యాడ్జీలతో.నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు అనంతరం బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మీదగా వదిలి పెట్టకపోతే భారీ ఎత్తున ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని అన్నారు. అంతకుముందు బెంగళూరు చెన్నై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కనే ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలబాలన్ వేసి తెలుగుదేశం పార్టీ నాయకులు నివాళులర్పించారు. మా నాయకుడు తప్పు చేయకనే తప్పు చేశాడని నిందలు వేయడం మానుకోవాలని అన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి వెళ్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయము చేరుకున్నారు. ఎన్ పి జయ ప్రకాష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడును అటు ప్రభుత్వం అటు పోలీసులు ఇబ్బందులకు ఆయన్ని అరెస్ట్ చేయడము మంచిది కాదని అన్నారు..72 వయసుగల మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనవసరంగా అరెస్ట్ చేయించడం మంచిది కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నల్ల బ్యాడ్జీలతో ర్యాలీగా వెళ్లి డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగం రాసిన విధానాన్ని అన్నారు.. జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులు జిల్లా సర్పంచ్ లఅధ్యక్షులు కోకో ప్రకాష్ నాయుడు. జిల్లా బీసీ సెల్ నాయకులు పార్లమెంటు సభ్యులు మాజీ ఎంపీటీసీ కోదండ యాదవ.. మంగళపల్లి సర్పంచి మురళి. చంద్రశేఖర్. (కవి) మాజీ సింగల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు. తగ్గువారి పల్లి వైస్. సర్పంచి మండల వైస్ ఉపాధ్యక్షులు లోకనాథ నాయుడు. కీర

మంద ఎంపీటీసీ మాజీ శ్రీనివాసులు. రాధాకృష్ణ. బాబు. మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జనార్దన్ గౌడ్. రాధా. మాజీ సింగల్ విండో అధ్యక్షుడు నాగరాజు నాయుడు. మాజీ మార్కెట్ చైర్మన్ జై చంద్రబాబు నాయుడు. పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ వల్లేరి కృష్ణకుమారి. మండల అధ్యక్షులు రాధా. రాధిక. దేవాని. తెలుగు యువత రమేష. గిరిబాబు. జంబు వారి పల్లి మాజీ సర్పంచ్ కమల్ నాథ్ రెడ్డి. మండల ఎస్సీలు అధ్యక్షులు రవి. ఎంపీటీసీ రవీంద్ర. మొగిలి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మంజునాథ్. వంశి. జెసిపి శివ. తెలుగుదేశం పార్టీ తిమ్మేజి పల్లి రైతు నాయకుడు రాజేందర్ నాయుడు. చిన్నయ్య. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ ఎత్తున మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అరెస్టుకు సందర్భంగా పార్టీ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జాకీర్.. రఘు. ఆనందయ్య. కేశవులు. నాసిర్. ఎంపీటీసీలు మాజీ సర్పంచులు టిడిపి నాయకులు పలువురు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ

● టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్

తిరుపతి, సెప్టెంబర్ 9, మనం న్యూస్: చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనప్రజాస్వామ్యానికి మాయని మచ్చ తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ ఆక్షేపించారు. రాజ్యాంగ హక్కులు, విలువలను తుంగలో తొక్కి, అవహేళన చేస్తున్నారని మండిపడ్డారు. నంద్యాలలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని సీఐడీ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. చంద్రబా బు అరెస్టు నేపథ్యంలో గత రాత్రి నుంచి తిరుపతిలోని నరసింహ యాదవ్ నివాసాన్ని చుట్టుముట్టారు పోలీసులు. ఆయన నివాసానికి రాకపోకలను స్తంభింప చేసిన పోలీసులు..,కనీసం కుటుంబ సభ్యులు కూడా వెలుపలకు వచ్చేందుకు వీలు లేకుండా చేశారు. ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులతో కలిసి నరసింహ యాదవ్ తన స్వగృహంలోని జాతీయ జెండాను చేత బూని నిరసన చేపట్టారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఒకానొక సందర్భంలో నర్సింహా యాదవ్కు పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం నడిచింది. తాను తగ్గేదే లేదంటూ భీష్మించి కూర్చున్న నరసింహ యాదవ్.., పోలీసుల తీరును తీవ్రస్థాయిలో తప్పుబట్టారు. చట్టాలను రక్షించలేని పోలీసులు, ఇక సామాన్యులను ఏమి కాపాడ తారని దుయ్యబట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పంచభూతాలను దోచుకున్న ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అని ఆరో పించారు. ఆంధ్రప్ర దేశ్లో అవినీతి రాజ్యమేలుతున్నా.., సమర్ధించు కుం టూ.., అవినీతిపరు లను పెంచి పోషిస్తున్న ముఖ్యమంత్రి జగన్ అని తీవ్రంగా విమర్శించా రు. సొంత బాబాయ్ వివేకానంద రెడ్డి హత్య కేసు ను జాప్యం చేస్తూ.., నిందితు లను కాపాడుతున్న ఏకైక సీఎం జగన్ అన్నారు. స్వలాభం కో సం రాష్ట్రాన్ని అధోగితి పాలు చేస్తున్న చరిత్ర ముఖ్యమం త్రి జగన్దేన్నా రు. ఇకనైనా చేసిన పొరపాటును సరిదిద్దుకొని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకి క్షమాపణ చెప్పాలని ఆయన డి మాండ్ చేశారు. నియంతృత్వ పోకడలతో ముందుకు సాగితే మూ ల్యం చెల్లించుకోవలసి వస్తుందని నరసింహ యాదవ్ హెచ్చరించారు.

చంద్రబాబు అరెస్టుతో రగిలిన నిరసన జ్వాలలు

● నిర్బంధాలు -అరెస్టులతో ఉద్రిక్త పరిస్థితులు

చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 9, మనం న్యూస్: నంద్యాలలో జరిగిన నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ శనివారం చిన్నగొట్టిగల్లు మండల తెలుగు తమ్ముళ్లు నిరసన బాటను చేపట్టారు. చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆదేశాల మేరకు అపార్టీ మండల కన్వీనర్ బెల్లంకొండ మురళి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా మోహరించి ప్రభుత్వంపై ఆగ్రహంతో విరుచుకుపడ్డా రు. ఈ సందర్భంగా కన్వీనర్ బెల్లంకొండ మురళి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయిన ఈ దినం దురుద్దీనమన్నారు. ప్ర జా సమస్యల పరిష్కారం కోసం పోరాడే ప్రతిపక్షాల పై అక్రమ కేసులు బనాయించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఏది ఏమైనప్పటికీ కూడా చంద్రబాబు అరెస్టుకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టారు. మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మూడుసార్లు ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవలందించిన మచ్చలేని నాయకుడన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద వైఖరిని ఆమె తూర్పారబట్టారు. ఇప్పటికే వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయిపోయాయని, ప్రజలు అభద్రతాభావంతో జీవిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే వీరికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.తమ నాయకుడు చంద్రబాబు నాయుడు విడుదలఅయ్యే వరకు ఉద్యమాలు తప్పవని ఎంతటి త్యాగానికైనా సిద్ధమన్నారు. నిర్బంధాలు అరెస్టులకు బెదిరేది లేదని ఆమె ఘాటుగా హెచ్చరించారు. నిర్బంధాలు- అరెస్టుల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు. చంద్రబాబు నాయుడు అరెస్టుతో ముందస్తు జాగ్రత్తగా చిన్నగొట్టిగల్లు మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులైన కన్వీనర్ బెల్లంకొండ మురళి,మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ, చిత్తూరు పార్లమెంట్ కార్యనిర్వాహన కార్యదర్శి కొట్టే శివకుమార్, అనంత చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం, కుమార్ స్వామి రెడ్డి,పోలీసులు హౌస్ అరెస్టులతో నిర్బంధించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శులు మోహన్ రెడ్డి,మల్లికార్జున రెడ్డి, ఆర్ వి రమణారెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జెడి బాలాజీ, భాకరాపేట గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బిజెపి అధ్యక్షులను కలిసిన ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తులసినాథ్

కుప్పం, సెప్టెంబర్ 9, మనం న్యూస్ : జిల్లా బిజెపి అధ్య క్షుడిగా నియమితులైన జగదీష్ ను శనివారం నాడు బిజెపి ఓబీ సీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తులసినాథ్ మర్యాదపూర్వకంగా క లిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా నూతన బిజెపి అధ్యక్షులు పార్టీ బలోపే తానికి చేసిన కృషిని వివరించారు. ఆయన కష్టాన్ని గుర్తించిన అధిష్టానం జిల్లా అధ్యక్ష పదవితో గౌరవించినట్టు భావిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రమోహన్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడం చట్టవిరుద్ధం

● పూతలపట్టు నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు లగడపాటి కృష్ణకుమారి

బంగారుపాళ్యం, సెప్టెంబర్ 9, మనం న్యూస్: బంగారుపాలెం. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలం నల్లగంపల్లికి చెందిన నియోజవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు లగడపాటి కృష్ణకుమారి మాట్లాడుతూ, తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టు అక్రమం, చట్ట విరుద్ధమని గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్టు చేయడం, దర్యాప్తు చేపట్టడం చట్టవిరుద్ధమని చెప్పారు..అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఎ(సి) ప్రకారం గవర్నర్ అనుమతి తప్పనిసరని వెల్లడించారు. ఈ విషయంలో స్పష్టత కరవైందన్నారు. ఒకవేళ గవర్నర్ అనుమతి తీసుకుని ఉంటే.. ఆ పత్రాలు చూపించాల్సి ఉంటుందని కృష్ణకుమారి తెలిపారు. గవర్నర్ అనుమతి లేకపోతే దర్యాప్తు చెల్లుబాటు కాదని స్పష్టం చేశారు. గవర్నర్ అనుమతి లేకుండా అదుపులోకి తీసుకుంటే.. అక్రమ నిర్బంధం అవుతుందని తెలిపారు. ఆ చర్యకు పాల్పడిన పోలీసు అధికారులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని కృష్ణకుమారి హెచ్చరించారు.

నేర నిరూపణ లేకుండా అరెస్ట్ అప్రజాస్వామికం

రామసముద్రం, సెప్టెంబర్ 9, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేసిన నేరం ఏంటో తెలియజేయకుండా అక్రమ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని మండల టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అంతే కాకుండా అల్లర్లు జరుగుతాయని నెపంతో మండల నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం ఎంత వరకు సమంజసం అని మండల తెలుగు తమ్ముళ్లు ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు పాలనలో స్కిల్ డెవలప్మెంట్ స్కీంలో అవినీతికి పాల్పడినాడని నిందా రోపన కింద ఎపి సి ఐడి శనివారం అరెస్ట్ చేయడంతో అల్లర్లు జరుగుతాయని భావించిన పోలీసులు ముందస్తు గా మండల టిడిపి అధ్యక్షుడు నాయకుడు విజయ్ కుమార్ గౌడు,మాజీ జెడ్పిటిసి శివశంకర్, మండల పార్టీ సెక్రటరీ చిన్నుస్వామి, నాయకులు సీతప్పను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఇది తెలుసుకున్న దుకాణదారులు స్వచ్ఛందంగా తమ దుకాణాలు మూసివేశారు. మండల తెలుగు తమ్ముళ్లు భారీ సంఖ్యలో విజయ్ కుమార్ గౌడు ఇంటి వద్దకు చేరుకున్నారు.దీనితో పోలీసులు విజయ్ కుమార్ గౌడును పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు.దీనికి నిరసనగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా చంద్రబాబు నాయుడు, లోకేష్ రాష్ట్రంలో పర్యటిస్తూ వైసిపి అరాచక పాలన గూర్చి ప్రజలకు తెలియజేస్తూ వారిని చైతన్యం చేస్తుండడంతో సైకో ముఖ్యమంత్రి రాబోయే ఎన్నికల్లో ఓడిపోతాననే అపద్రవా భావనతో చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు నమోదు చేసి తద్వారా టిడిపి నాయకుల ను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికలలో గెలవాలని చూస్తున్నారని, ఇలాంటి కుయుక్తులు జరగనియ్యబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు స్థానికం రాజేష్, చెంగారెడ్డి, మా జీ మండలపార్టీ అధ్యక్షుడు కొండూరు నారాయణరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్రీనాథ్, రెడ్డి వారి ప్రదీప్ రెడ్డి వేణుగోపాల్,. డిష్ కృష్ణప్ప. గోపాలకృష్ణ, మాజీ సర్పంచ్, కృష్ణమరాజు, సంకరప్ప, బోయ రమనప్ప,జిల్లా టిడిపి మైనార్టీ నాయకులు ఒంటెల అల్తాఫ్, శివ, కిట్టా, సలీం, చంద్రప్ప, అశోక్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

పండుగ వాతావరణంలో వేంకటపతి నగర్‌లో భూ పట్టాలు పంపిణీ

- ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ మోహిత్ రెడ్డి చొరవతో..
- 22ఎ నిషేధిత జాబితా నుంచి విముక్తి
- 36 ఏళ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం
- 760 కుటుంబాలకు లబ్ధి.. ప్రొసీడింగ్స్ అందజేత
- ముఖ్య అతిధులుగా హాజరైన జిల్లా కలెక్టర్, జేసీ
- లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తూ.. ప్రారంభించిన అతిథులు

తిరుపతి రూరల్, సెప్టెంబర్ 9, మనం న్యూస్: తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం పరిధిలోని వేంకటపతి నగర్ పంచాయతీలో పండుగ వాతావరణంలో భూ పట్టాల పంపిణీ కార్యక్రమం వేడుకగా సాగింది. 36 ఏళ్లుగా నెలకొన్న భూ సమస్యకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ మోహిత్ రెడ్డి చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. శనివారం వేంకటపతి నగర్‌లో ఏర్పాటు చేసిన వేడుకకు ముఖ్య అతిథిగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, విశిష్ట అతిథులుగా జిల్లా కలెక్టర్ వెంకట రమణా రెడ్డి, జేసీ బాలాజీ హాజరయ్యారు. అతిథులు 760 మంది లబ్ధిదారులకు శాశ్వత భూ హక్కు కల్పిస్తూ జారీ చేసిన ప్రొసీడింగ్స్ ను అందజేశారు. అంతే కాకుండా క్రయ విక్రయాలకు రిజిస్ట్రేషన్ కోసం అవకాశం కల్పిస్తూ ఆ ప్రక్రియను మోహిత్ రెడ్డి ల్యాప్ టాప్‌లో బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ క్రమంలో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తరాల నాటి సమస్యకు పరిష్కారం చూపిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పట్ల బ్రతికి నంతకాలం రుణపడి ఉంటామని స్పష్టం చేశారు. తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ వేంకటపతి నగర్ పంచాయతీ ప్రజలకు మాట ఇచ్చిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట నిలుపుకున్నారని పేర్కొన్నారు. ఏళ్ల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామన్నారు. ఈ సమస్య విన్న అధికారులు కూడా విస్తుపోయారని తెలిపారు. తిరుమలలో స్థలం కోల్పోగా ప్రత్యామ్నాయంగా వేంకటపతి నగర్‌లో ఇచ్చిన స్థలంకు హక్కులు కల్పించేందుకు 36 సంవత్సరాల కాలం పట్టిందన్నారు. సకాలంలో స్పందించిన జిల్లా కలెక్టర్, జేసీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మీ బిడ్డగా మీకు అందుబాటులో ఉంటా నన్ను ఆశీర్వదించాలని మోహిత్ రెడ్డి ప్రజలను కోరారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ అవగాహన లోపంతో సమస్య పరిష్కారంలో జాప్యం నెలకొందన్నారు.ఆలస్యానికి గత అధికారుల తరపున క్షమాపణ కోరారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కృషితో 760 కుటుంబాల కల సాకారం అయిందన్నారు. మంగళం, ఇతర ప్రభుత్వ భూముల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారందరికీ దాదాపు 2,500 మందికి నిబంధనల మేరకు భూ హక్కులు కల్పిస్తామని స్పష్టం చేశారు. మరో రెండు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు తెలియజేశారు. ఇది అధికారులుగా మాబాధ్యత అని చెప్పుకొచ్చారు. జేసీ బాలాజీ మాట్లాడుతూ మీకు ఇప్పుడు కల్పించే హక్కు ఉచితంగా కల్పించింది కాదు.. ఇది మీ హక్కు. అని తెలిపారు. అధికారులు పాజిటివ్ గా స్పందించి ఉంటే సమస్య ఎప్పుడో పరిష్కారం అయ్యేదన్నారు. 1986 నుంచి మూడు తరాల ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. పట్టువదలని విక్రమార్కుల్లా ఎమ్మెల్యే, తుడా ఛైర్మెన్ వెంట పడి సమస్య పరిష్కారానికి సంకల్పించారని కొనియాడారు. రెవెన్యూ, టీటీడీ నుంచి అనుమతులు, 22ఎ నిషేధిత జాబితా నుంచి తొలగింపు వంటి ప్రక్రియలు శరవేగంగా సాగేలా చేశారు. అందరూ బాగుండాలని జేసీ బాలాజీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీవో కనకనరసా రెడ్డి, తుడా సెక్రెటరీ లక్ష్మి, తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, గ్రామ సర్పంచి చిన్ని యాదవ్, జిల్లా రిజిస్టర్ అధికారి శ్రీరామ్, సచివాల సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పలు దేవాలయాలలో ఘనంగా శ్రావణ మాస శనివార పుజలు

శాంతిపురం, సెప్టెంబర్ 9, మనం న్యూస్: శ్రావణమాసం పురస్కరించుకొని చివరి శనివారం కావడంతో భక్తులు వెంకటేశ్వర స్వామి దేవాలయాలకు పోటెత్తారు. శ్రవనా నక్షత్రం రోజున శనివారం వ్రతం పూజ ఉపవాసం తదితర ఆచారాలు ఈ యొక్క శ్రావణమాసంలో హిందువులు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా మండలంలోని పలు వెంకటేశ్వర స్వామి దేవాలయాలలో భక్తులు భక్తి శ్రద్ధలతో వారి మొక్కులను తీర్చుకున్నారు. రాళ్ళబూదుగూరు గ్రామంలో కొండపై వెలిసిన అతి పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నాలుగవ శనివారం పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి తలనీలాలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామ వీధులలో స్వామివారు ఊరేగింపుగా భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాన్ని రాళ్ళబుదుగూరు గ్రామానికి చెందిన దిలీప్ కుమార్ కుటుంబ సభ్యులచే అందిచ్చారు.

తిరుపతిలో టిడిపి నాయకుల అరెస్టులు

- మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మతో స్థానిక టిడిపి నాయకులు

తిరుపతి, సెప్టెంబర్ 9, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా తిరుపతిలో టిడిపి నాయకులు నిరసన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ,, సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం తోపాటు స్థానిక టిడిపి నాయకులను కార్యకర్తలను తిరుపతి ఈస్ట్ పోలీసు వారు అరెస్టు చేశారు.

చంద్రబాబు నాయుడు అరెస్ట్ చాలా బాధాకరం

- గాలి బ్రదర్స్

తొట్టంబేడు, సెప్టెంబర్ 9, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు మరియు తొట్టంబేడు మండల అధ్యక్షులు గాలి.మురళి నాయుడు ఆధ్వర్యంలో తొట్టంబేడు పోలీస్ స్టేషన్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు నల్ల కండువాలతో చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్టీ అధ్యక్షులు చింతపట్ల భాస్కర్ నాయుడు మాజీ వైస్ ఎంపీపీ చంద్రారెడ్డి, ఘట్టమనేని శంకర్ నాయుడు తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మెరిమి వెంకటసుబ్బయ్య తొట్టంబేడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నెల్ల బల్లి, సునీల్, జి.శేషమనాయుడు, కనపర్తి శంకర్ నాయుడు, రామచంద్ర నాయుడు, భయ్యా రెడ్డి ,కే రత్నయ్య, బి ఫాల్గుణ, బి బాలాజీ, ఎం మణి,కంచనపల్లి మోహన్,తొట్టంబేడుభాస్కర్, బాలసుబ్రమణ్యం, సింగమాల భాస్కర్, తొండుగున్నయ్య, సాలి రాజా పురుషోత్తమ నాయుడు, సి మధు నాయుడు, దీ.విజయ్ కుమార్ నాయుడు, బాబు రెడ్డి, జనార్దన్ రెడ్డి, పొదిలి ధనంజయ, సి తిరుపాలు డి కిరణ్,జగదీష్,శంకర్,పి విజయ్ కుమార్, పి వెంకయ్య, మునిరత్నం సుబ్రహ్మణ్యం, గంధం శ్రీనివాసులు, కుప్పయ్య,ఆనందయ్య, నాని, ఎస్ కరీముల్లా, శ్రీనివాసులు, వసంత నాయుడు సి, ఎం బాబురెడ్డి, పి ప్రతాప్, ఎం మణి, ఎం చిరంజీవి, డి ప్రభాకర్, బి భాస్కర్,కంచనపల్లి వీరస్వామి, సంక్రాంతి వెంకటేష్,, ఎం ముని ప్రసాద్, చంద్రబాబు, సుబ్రహ్మణ్యం,, కనపర్తి చలపతి,సుశేఖర్ నాయుడు, సురేంద్ర యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

దంపతులపై దాడి చేసిన దాయదులు

మదనపల్లి క్రైమ్, సెప్టెంబర్ 9, మనం న్యూస్: పాడి ఆవుల కోసం పొలంలో పెంచుకున్న గడ్డి విషయమై దంపతులు దాయాదులతో గొడవపడ్డారు. దీంతో మాట మాట పెరగడంతో దయాధులు దంపతులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. శనివారం కురబలకోట మండలంలో చోటుచేసుకున్న ఘటనపై బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మట్లవారిపల్లి పంచాయతీ వనమ రెడ్డిగారిపల్లి కు చెందిన మల్ రెడ్డి (40), అతని భార్య సుశీల (30), ఊరికి సమీపంలో ఉన్న వ్యవసాయ బావి దగ్గర పాడి ఆవుల కోసం గడ్డిని పెంచుకున్నారు. గడ్డి ఏపుగా పెరిగి దాయాదుల పొలం గట్లపై పడడంతో వారు ఆ గడ్డిని ధ్వంసం చేశారు. ఈ విషయమై నిలదీసిన దంపతులపై దయాధులు పెద్ద గోపాల్ రెడ్డి, చిన్న గోపాల్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సుశీల మరికొందరు కలిసి మూకుమ్మడిగా దాడి చేసి చితక భాదారు. గాయపడిన దంపతులను చికిత్స నిమిత్తం కుటుంబీకులు మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా, డాక్టర్లు పరీక్షించి వైద్యం అందించడంతో కోలుకుంటున్నారు. బాధితుల ఫిర్యాదుతో ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు టిడిపి శ్రేణుల నిరసన

- జాతీయ రహదారిపైన నిరసన సెగలు

చంద్రగిరి, సెప్టెంబర్ 9, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసినందుకు టిడిపి శ్రేణులు నిరసనలు చేశారు. శాంతియుతంగా నిరసన చేపట్టారు. శనివారం వేకువ జాము నుంచే తెలుగుదేశం పార్టీ నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. అయినా తెలుగు తమ్ముళ్లు తమ నాయకుడిని కక్ష పూరితంగా అరెస్టు చేశారంటూ పెద్ద సంఖ్యలో రోడ్డు పై కి వచ్చారు. చంద్రగిరి మండలం పనపాకం వద్ద పూతల పట్టు నాయుడు పేట జాతీయ రహదారిలో రోడ్డుకు అడ్డంగా బైఠాయించి శాంతియుతంగా తమ నిరసన వ్యక్తం చేశారు. తెలుగు తమ్ముళ్లు ప్రభుత్వానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, పోలీసుల కు వ్యతిరేకంగా నినాదాలు మిన్నంటాయి. అనంతరం చంద్రగిరిలో నాగాలమ్మ కూడలి వద్ద టిడిపి నాయకులు భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు టవర్ క్లాక్ కూడలిలో శాంతియుత ర్యాలీ నిర్వహించి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. తెలుగు తమ్ముళ్లు మానవహారం చేశారు .ఈ సందర్భంగా నాయకులు మాటాడుతూ తమ అధినాయకుని అరెస్టు చేశారు. ఆవేశంలోనూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహించడం వెనుక పార్టీ నేర్పించిన క్రమశిక్షణ ఉందన్నారు. ఎఫ్ ఐ ఆర్ నందు చంద్రబాబు నాయుడు పేరు లేకపోయి నప్పటికీ ఒత్తిడితో పోలీసులు బాధ్యతా రహితంగా ప్రవర్తించటం సిగ్గుచేటు అన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు అయిన చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడానికి ముందు పాటించవలసిన కనీస న్యాయపరమైన అంశాలను కూడా పరిగణలోకి తీసుకోకపోవడం చాలా బాధాకరం పోలీసులు ఎంతటి ఒత్తిడికి గురవుతున్నారని తెలుస్తుంది అన్నారు. కనీసం ఎందుకు అరెస్టు చేస్తున్నారని చెప్పలేని స్థితిలో పోలీసులు ఉన్నారంటే ప్రజాస్వామ్యం ఎంత ఖూనీ అవుతుందో తెలుస్తూందని విచారం వ్యక్తంచేశారు. బే షరతుగా తమ నాయకుని విడిచిపెట్టలేదంటే రాష్ట్రంలో ఏర్పడబోవు శాంతి విధాతానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటివరకు టిడిపి శ్రేణుల శాంతిని చూశారని ఇకమీదట నాణానికి రెండో వైపు మాదిరిగా తీవ్ర పరిణామాలు చూసారని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు,మహిళలు, యువత, పార్టీకి చెందిన వివిధ విభాగాల శ్రేణులు పాల్గొన్నారు.

ధర్నాలతో దద్దరిల్లిన మదనపల్లె

- చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికం
- ధర్నాలు చేయకుండా పహారా కాసిన పోలీసులు
- పట్టుబట్టి నిరసనలు తెలిపిన టీడీపీ శ్రేణులు
- టీడీపీ ఆందోళన కారులు 26 మంది అరెస్ట్
- ప్రివెంటివ్ కేసులు నమోదు చేశామన్న డిఎస్పీ కేశప్ప

మదనపల్లి క్రైమ్, సెప్టెంబర్ 9, మనం న్యూస్: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు తో ఆ పార్టీ శ్రేణుల్లో ఆగ్రహ జ్వాలలు రగిలాయి. కర్నూలు జిల్లా నంద్యాలలో శుక్రవారం రాత్రి పోలీసులు చంద్రబాబు నాయుడిని అరెస్టు చేసి విజయవాడకు తరలించిన విషయం తెలియడంతో అరెస్టును నిరసిస్తూ టీడీపీ శ్రేణులు రగిలిపోయారు. మదనపల్లెలో పలుచోట్ల ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించి వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇందులోభాగంగా శనివారం మదనపల్లి టమోటా మార్కెట్ యార్డ్ ఎదురుగా మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తనయులు చాణక్యతేజ, యశస్విరాజ్ లు కార్యకర్తలతో కలిసి నిరసన చేస్తుండగా వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం 26 మందిపై ప్రివెంటివ్ కేసులు నమోదు చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట అరుణ్ తేజ్ కార్యకర్తలతో కలసి సీఎం దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా తనయుడు జునైద్ అక్బరీ కార్యకర్తలతో కలసి బెంగళూరు బస్టాండ్ లో నిరసన చేస్తుండగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. అలాగే ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం కావడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. దుకాణదారులు ఇతర వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులను మూసివేసి బంద్ పాటించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా టీడీపీ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పాటు సీఎం జగన్ మోహన్ రెడ్డిని విమర్శించారు. దీంతో మదనపల్లెలో నిర్వహించిన బంద్ పాక్షికంగా సాగిన ప్రశాంతం అయ్యింది. ఈ సందర్భంగా డీఎస్పీ కేశప్ప మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో డివిజన్ పరిధిలో మొత్తం 30 మందిని అరెస్టు చేసినట్లు డిఎస్పి తెలిపారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసన తెలిపిన తెలుగు తమ్ముళ్లు

- నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసిస్తూ రోడ్డుపై బైఠాయింపు

శాంతిపురం, సెప్టెంబర్ 9, మనం న్యూస్: శాంతిపురం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని సిఐడి అధికారులు ఆక్రమ అరెస్టులను నిరసిస్తూ మండలంలో తెలుగుదేశం పార్టీ మండల నేతలు నిరసన వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. మండల నేతలు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు దేశంలోనే తన మంచి పరిపాలన ద్వారా ప్రజలకు మంచి పాలన అందిస్తూ అంతర్జాతీయ గుర్తింపు పొందిన తెలుగు దేశం పార్టీ అధ్యక్షుని ఎటువంటి ఆధారాలు అరెస్టు చేయడంపై మేము ఖండిస్తున్నామని మంచి పరిపాలన దక్షిత కలిగిన నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి జగన్ ప్రభుత్వం తన యొక్క నిరంకుశ ధోరణి కి సాక్ష్యమని నాయకులన్నారు. ప్రజలందరూ ఈ సైకో జగన్ పాలనను గమనిస్తున్నారని కచ్చితంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.రాబోయే రోజుల్లో ప్రజాతీర్పులు మీకు చెంపపెట్టులా ఉంటుందని ప్రజాస్వామ్యంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. జగన్ ప్రభుత్వం చేస్తున్నా అవినీతి ఆరోపణలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతు నొకేందుకే ఇలాంటి ఆక్రమ అరెస్టులును ప్రజలు గమనిస్తున్నారని అధికారం శాశ్వతం కాదని ఇది గుర్తించుకోవాలని ఆమె ఘాటుగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పివి నాగరాజ్, విజయరామ్ రెడ్డి, ఆర్ఎస్ మని,ఏఎంసి నాగరాజు, చంద్రశేఖర్, ఉయ్యాల జయరాం రెడ్డి, గోపాల్, రుద్రప్ప, బాలకృష్ణ,బసవరాజు, జయరాజ్, లోకేష్, నామాలప్ప, నారాయణప్ప,సుబ్బు, రాజేంద్ర, మంజునాథ్, పుష్ప నారాయణస్వామి, శకుంతల శ్రీనివాసులు, అనసూయ, సుగుణమ్మ, చంద్రకళ, శ్యామలమ్మ ,పలువురు మహిళా నేతలు, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

అనుప్పల్లి.. అన్ని విధాలా అభివృద్ధి

- తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

చంద్రగిరి, సెప్టెంబర్ 9, మనం న్యూస్: రామచంద్రాపురం మండలం అనుప్పల్లి పంచాయతీని అన్ని విధాలా అభివృద్ధికి చర్యలు చేపడతామని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తుమ్మలగుంటలోని నివాసం వద్ద అనుప్పల్లి పార్టీ నాయకులతో మోహిత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ఏ నియోజకవర్గంలో జరగని విధంగా చంద్రగిరి పరిధిలో అభివృద్ధి జరిగింది. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజల కోసం నిరంతరంగా పరితపించారు. ప్రజా శ్రేయస్సుకు అహర్నిశలు కృషి చేశారు. రాష్ట్రంలో చంద్రగిరికి ఓ ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని గుర్తు చేశారు. పంచాయతీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను సేకరించారు. త్వరలో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పనులు ప్రారంభిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడు హర్షిత్ రెడ్డి, మండల పార్టీ ఇంఛార్జి గణపతి నాయుడు, వైఎస్ఆర్సిపి నాయకులు నిరంజన్ రెడ్డి, పాటూరు నాథముని, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ దిష్టిబొమ్మ దహనం

- తిరుపతి టిడిపి నాయకులు ఆందోళన

తిరుపతి, సెప్టెంబర్ 9, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా సీఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను తిరుపతి టిడిపి నాయకులు దగ్ధం చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ కార్యాలయం ఎదుట కోడలిలో సీఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను స్థానిక టిడిపి నాయకులు రాష్ట్ర తెలుగు యువత ఆర్చి శ్రీనివాసులు , మహేష్ యాదవ్‌ల ఆధ్వర్యంలో సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలతో జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి నడిబొడ్డ మున్సిపల్ ఆఫీస్ సర్కిల్ నందు సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కార్యక్రమంలో ఈరోజు మమ్మల్ని ఈస్ట్ పోలీస్ స్టేషన్ నందు అరెస్టు చేయడం జరిగింది.పోలీసు వారు అక్రమ అరెస్టుల్లో భాగంగా తిరుపతి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు మునిశేఖర్ రాయల్. పతి నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్ ,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఆర్చి శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంట్ పార్టీ కార్యదర్శి రాజయ్య, తిరుమల యువత నాయకులు రాఘవ, తెలుగు యువత వంశి అందరిని వేస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేయడం జరిగింది.



నేటి యుగంలో యుద్ధం ఉండకూడదు

ఉక్రెయిన్ యుద్ధంపై తీర్మానం.. జీ20 ప్రకటనపై స్పందించిన ఉక్రెయిన్

జీ20 ఢిల్లీ డిక్లరేషన్ భూభాగాలను స్వాధీనం చేసుకునేందుకు బలప్రయోగం చేసే ముప్పు నుంచి దూరంగా ఉండాలని దేశాలను కోరింది. ఉక్రెయిన్‌లో సమగ్ర, న్యాయమైన, శాశ్వత శాంతిని నెలకొల్పాలని పిలుపునిచ్చింది. ఉక్రెయిన్‌లో యుద్ధానికి సంబంధించి రష్యా గురించి నేరుగా ప్రస్తావించకుండా అణ్వాయుధాల ఉపయోగం లేదా ముప్పు ఆమోదయోగ్యం కాదని సభ్య దేశాలు కోరాయి. యూఎన్ చార్టర్కు అనుగుణంగా అన్ని దేశాలు ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారం లేదా ఏదైనా దేశ రాజకీయ స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా ప్రాదేశిక స్వాధీనం కోసం బెదిరింపు లేదా బలప్రయోగం నుంచి దూరంగా ఉండాలి అని జీ20 నాయకులు ఆమోదించిన ప్రకటనలో తెలిపారు. ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి సభ్య దేశాలు ఇండోనేషియా బాలీలో జరిగిన తీర్మానాన్ని పునరుద్ఘాటించాయి. ఐక్యరాజ్య సమితి నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రపంచ దేశాలు నడుచుకోవాలని పిలుపునిచ్చాయి. అణ్వాయుధ ప్రయోగాల ముప్పు ఉండకూడదని కోరాయి. 2022లో ఉజ్బెకిస్థాన్లో జరిగిన సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ.. 'నేటి యుగంలో యుద్ధం ఉండకూడదు' అని డిక్లరేషన్ పేర్కొంది.

ఉక్రెయిన్ యుద్ధం కారణంగా అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానంగా చర్చించారు. ప్రపంచ ఆహార, ఇంధన భద్రత, సరఫరా గొలుసులు, ద్రవ్యోల్బణంపై యుద్ధం ప్రభావం చూపుతోందని తీర్మానించారు. కరోనా మహమ్మారి సృష్టించిన ఆర్థిక విపత్తు నుంచి కోలుకుంటున్న దేశాలను ఉక్రెయిన్ యుద్ధం కష్టకాలంలోకి నెట్టేసిందని సభ్యదేశాలు అభిప్రాయపడ్డాయి. రష్యా, ఉక్రెయిన్ నుంచి ముడి పదార్థాలను ఎటువంటి అడ్డుంకులు లేకుండా సరఫరా చేయాలని జీ20 సమ్మిట్ పిలుపునిచ్చింది. సంక్షోభాలకు శాంతియుత పరిష్కారాలు, దౌత్యం, చర్చలు చాలా ముఖ్యమైనవని ఈ డిక్లరేషన్ అభిప్రాయపడింది.అంతర్జాతీయ ఆర్థిక సహకారానికి జీ20 ప్రధాన వేదిక అని పునరుద్ఘాటిస్తూ.. జీ20 భౌగోళిక, రాజకీయ, భద్రతా సమస్యలను పరిష్కరించడానికి వేదిక కానప్పటికీ, జీ20 నాయకులు ఈ సమస్యలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన పరిణామాలను కలిగిస్తాయని అంగీకరించారు.

స్పందించిన ఉక్రెయిన్

ఉక్రెయ్పి రష్యా దాడికి సంబంధించి జీ20 గ్రూప్ దేశాల ఉమ్మడి ప్రకటన పట్ల గర్వపడాల్సిన పనిలేదని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ శనివారం పేర్కొంది. రష్యా గురించి ప్రస్తావించనందుకు విమర్శలు గుప్పించింది. ఉక్రేనియన్ పక్షం జీ20 సమావేశంలో పాల్గొన్నట్లయితే పరిస్థితిని వివరించే అవకాశం ఉండేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒలేగ్ నికోలెంకో ఫేస్‌బుక్‌లో రాశారు.

21వ శతాబ్దం చాలా ముఖ్యమైనది

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (మనం న్యూస్): జీ20 శిఖరాగ్ర సదస్సులో ఆతిథ్య దేశాధినేత హోదాలో ప్రారంభోపన్యాసం చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచంలో ఒకరిపై ఒకరికి నమ్మకాన్ని కోల్పోయేలా చేసిందని.. ఈ పరిస్థితుల్లో మనమందరం పరస్పరం నమ్మకంతో కలిసి ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కొవిడ్ 19లాంటి మహమ్మారిని తరిమికొట్టిన విధంగానే.. యుద్ధంతో ఏర్పడిన సంక్షోభాన్ని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. 21వ శతాబ్దం చాలా ముఖ్యమైనదని.. పాత సమస్యలకు కొత్త పరిష్కారాలు చాపాలన్నారు. భారత్ ఎంతో ప్రతిష్టాత్మకంగా దిల్లీలో నిర్వహిస్తున్న జీ20 శిఖరాగ్ర సదస్సులో ఆతిథ్య దేశాధినేత హోదాలో శనివారం ఉదయం ప్రారంభోపన్యాసం చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' మంత్రంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. చర్చలు ప్రారంభించే ముందు మొరాకో భూకంపంపై విచారం వ్యక్తం చేశారు. భూకంప మతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మొరాకోకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జీ20 అధ్యక్ష హోదాలో భారత్ మీకు స్వాగతం పలుకుతోంది. ప్రస్తుతం 21వ శతాబ్దంలో ప్రపంచానికి కొత్త దిశ, దశ సూచించడానికి ఇదే కీలక సమయం. పాత సవాళ్లు ఇప్పుడు కొత్త సమాధానాలు కోరుతున్నాయి. అందుకనే మనం హ్యూమన్ సెంట్రిక్ అప్రోచ్‌తో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలో పేద, సంపన్న దేశాల మధ్య భేదాలు, ఇంధనం నిర్వహణ, ఆహారం, హెల్త్, ఎనర్జీ, నీటి భద్రత వంటి సమస్యలకు సమాధానం కోసం ముందుకు వెళ్లాల్సిందే. భారత్ జీ20 అధ్యక్షతన దేశం లోపల, బయట అందరిని కలుపుకొని పోవడానికి ప్రతీకగా నిలిచింది. ఇది ప్రజల జీ20 అనడానికి నిదర్శనంగా మారింది. దేశంలోని 70పైగా నగరాల్లో 200కుపైగా జీ20 సదస్సులు జరిగాయని నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి అన్నారు. జీ20 కూటమిలో భాగస్వామిగా చేరింది ఆఫ్రికన్ యూనియన్. ప్రధాని మోదీ చేసిన ప్రతిపాదనకు కూటమిలోని అన్ని దేశాలు ఆమోదం తెలపడం వల్ల అధికారికంగా కూటమిలో చేరింది. కూటమిలో శాశ్వత సభ్యతం పొందడం వల్ల ఆఫ్రికన్ యూనియన్ అధ్యక్షుడు అజలి అసౌమనీకి స్థానం కల్పించారు. ఆయనను భారత విదేశాంగ మంత్రి జైశంకర్ తీసుకువచ్చి శాశ్వత సభ్యుల వరుసలో కూర్చోబెట్టారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ''సబ్‌కా సాథ్ భావనతోనే ఆఫ్రికన్ యూనియన్‌కు జీ20 సభ్యత్వం ఇవ్వాలని భారత్ ప్రతిపాదిస్తోంది. ఈ ప్రతిపాదనకు అందరూ అంగీకరిస్తారని నమ్ముతున్నాను. మీ అనుమతితో జీ20 సభ్యుడి దౌలో ఆఫ్రికన్ యూనియన్ అధ్యక్షుడు గ్రూపులో స్థానాన్ని స్వీకరించాలని ఆహ్వానిస్తున్నాను'' అని మోదీ ప్రకటించారు. ఇండియా పేరు మార్పుపై చర్చ జరుగుతున్న తరుణంలో 'భారత్' పేరుతో జీ20 సదస్సులో పాల్గొన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. జీ20 అధ్యక్ష్య హోదాలో ప్రారంభోపన్యాసం చేసిన మోదీ.. భారత్ నేమ్ బోర్డును ఉపయోగించారు.

విదేశీ అగ్రనేతలకు దేశీయ రుచులు

- జాఫ్రానీ గుచ్చీ పులావ్.. కుర్‌కురీ బెండీ..

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేసిన జీ20 ప్రత్యేక విందు కోసం ప్రపంచ నాయకులు భారత్ మండపానికి చేరుకున్నారు. వారికి రాష్ట్రపతి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శనివారం శుభాకాంక్షలు తెలిపారు. జీ20 శిఖరాగ్ర సదస్సులో ప్రపంచ అగ్రనేతలకు భారతీయ వంటకాలను రుచి చూపించారు. ఈ మేరకు భారత్ మండపం వద్ద వంటకాలను సిద్ధం చేశారు. ఈ రెండు రోజులు పాటు ఈ వీఐపీ సదస్సుకు ఐటీసీ హోటల్స్ ఆహారాన్ని అందిస్తున్నాయి. వివిధ దేశాల అగ్రనాయకులు బ్రేక్ ఫాస్ట్ మాత్రం వారివారికి కేటాయించిన విడిది హోటళ్లలోనే పూర్తిచేస్తారని ప్రభుత్వ వర్గాలు ఓ ఆంగ్లపత్రికకు వెల్లడించాయి. లంచ్, స్నాక్స్, డిన్నర్, పానీయాలను మాత్రం భారత్ మండపంలో స్వీకరిస్తారు. అందు కోసమే ఐటీసీ హోటల్స్ తమ పాకశాస్త్ర నిపుణులు మొత్తాన్ని అక్కడికే చేర్చింది. వసుధైక కుటుంబం థీమ్లో మెనూ సిద్ధం చేయడం కోసం వీరిని వినియోగిస్తోంది.

భారత్లోని మసాలా, సుగంధ ద్రవ్యాల విశిష్టతను విదేశీ అతిథులకు తెలియజేసేలా మెనూను సిద్ధం చేశారు. తందూరీ ఆలూ, కుర్కురీ బెండీ, జాఫ్రానీ గుచ్చీ (ఒకరకమైన పుట్టగొడుగులు) పులావ్, పన్నీర్ తిల్వాల వంటివి శనివారం లంచ్లో అందిస్తున్నారు.

డిన్నర్లో పెరుగు, చిరుధాన్యాలు, చట్నీతో కూడిన చాట్ ఏర్పాటు చేశారు. ఇక మెయిన్ కోర్సో పనసపండుతో చేసిన గాలెట్టె (బ్రెడ్ వంటి ఫ్రెంచి వంటకం), గ్లేజ్డ్ ఫారెస్ట్ మష్రూమ్, చిరుధాన్యాల వంటకాలు, కేరళ రెడ్రైస్, వివిధ రకాల బ్రెడ్లతోపాటు ముంబయి పావ్ కూడా అందిస్తారు.

ఇక అతిథులు ఎక్కువగా ఇష్టపడే డెజర్టో యాలకులు, ఊదలతో చేసిన మధురిమ అనే పుడ్డింగ్, ఫిగ్ పీచ్ కంపోట్, ఆంబేమొహార్ క్రిస్పీస్, పాలు-గోధుమలతో చేసిన నట్స్ ఉంటాయి.

పానీయాల్లో కశ్మీరీ ఖావా, ఫిల్టర్ కాఫీ, డార్జిలింగ్ టీ, పాన్ ఫ్లేవర్డ్ చాక్లెట్ ఏర్పాటు చేశారు.

ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం

జీ20 కూటమిలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆఫ్రికన్ యూనియన్ జీ20లో శాశ్వత సభ్యత్వం పొందింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిపాదించిన ప్రతిపాదనను అన్ని సభ్య దేశాలు స్వాగతించాయి. స్వాగతించారు. నేడు భారత్ మండపంలో జరిగిన వన్ ఎర్త్ సెషన్ ప్రారంభోపన్యాసంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ విషయాన్ని ప్రతిపాదించగా.. అందరు సభ్యుల అంగీకారంతో ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ప్రధాని మోడీ యూనియన్ ఆఫ్ కొమొరోస్ ప్రెసిడెంట్, ఆఫ్రికన్ యూనియన్ చైర్పర్సన్ అజాలి అసోమానిని జీ20 హై టేబుల్లో కూర్చోవాలని ఆహ్వానించారు. ఆనందోత్సాహాలు, చప్పట్ల మధ్య, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అసోమానీని తన సీటుకు తీసుకెళ్లారు. ఆ తర్వాత ప్రధాని మోడీ, అసోమానీ ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. మీ అందరి మద్దతుతో ఆఫ్రికన్ యూనియన్ను ఎ20లో చేరాలని ఆహ్వానిస్తున్నాను అని ఎ20 సమ్మిట్లో ప్రధాని మోడీ అన్నారు. గ్లోబల్ సౌత్లోని ఈ కీలక కూటమిని ప్రపంచంలోని అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల ఎలైట్ గ్రూప్కి తీసుకురావాలనే ప్రతిపాదనకు మంచి స్పందన లభించింది. దీంతో 55 దేశాల ఆఫ్రికన్ యూనియన్ జీ20లో శాశ్వత సభ్యత్వం పొందింది. ఆఫ్రికన్ యూనియన్ జీ20 సభ్యత్వం కోసం భారత్ చాలా కాలంగా ఒత్తిడి చేస్తోంది. ఈ ఏడాది జూన్లో ఆఫ్రికన్ యూనియన్ను గ్రూపింగ్లో శాశ్వత సభ్యుడిగా చేయాలని కోరుతూ ప్రధాని మోదీ జీ20 నేతలకు లేఖ రాశారు. ఆఫ్రికన్ యూనియన్ అనేది ఆఫ్రికన్ ఖండంలోని దేశాలను రూపొందించే 55 సభ్య దేశాలతో కూడిన ప్రభావవంతమైన సంస్థ. దాదాపు 130 కోట్ల జనాభా కలిగిన ఏయూ ఇందులో చేరడంతో జీ20 కూటమి ప్రపంచానికి మరింత చేరువైనట్లైంది. జీ20 కూటమిలో ఇప్పటి వరకు ఏయూ నుంచి కేవలం ఒక్క దక్షిణాఫ్రికా మాత్రమే సభ్యదేశంగా ఉంది. కానీ, ఇప్పుడు భారత్ చొరవ, సభ్యదేశాల అంగీకారంతో ఆఫ్రికన్ యూనియన్ శాశ్వత సభ్యత్వాన్ని పొందింది.

జీ20లో ఏయూ చేరడమనేది ఇటు కూటమితో పాటు ఆఫ్రికాకు కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అగ్ర దేశాలు ఎన్నో ఆఫ్రికాలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయి. చైనా ఇప్పటికే ఆఫ్రికాకు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉండడంతో పాటు భారీ స్థాయిలో రుణాలు ఇచ్చే దేశంగా కూడా ఉంది. రష్యా కూడా ఇక్కడి దేశాలకు ప్రధాన ఆయుధ సరఫరాదారుగా ఉంది. గల్ఫ్ దేశాలూ అక్కడ భారీ స్థాయిలో పెట్టుబడులు పెడుతున్నాయి. ఇతర యూరప్ దేశాలు కూడా పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయి. కూటమికి కూడా చాలా లాభాలున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద స్వేచ్ఛా వాణిజ్యానికి కేంద్రంగా మారనుంది. ఆఫ్రికాలో ప్రపంచానికి అవసరమైన వనరులు పుష్కలంగా ఉన్నాయి. ప్రపంచంలో 60శాతం పునరుత్పాదక శక్తి వనరులు ఆఫ్రికా ఖండంలోనే ఉండడం గమనార్హం. ఖనిజాలకు కూడా ఆఫ్రికా నిలయంగా ఉంది. లిథియం-అయాన్ బ్యాటరీల తయారీలో కోబాల్ట్ కీలక ఖనిజం. ప్రపంచవ్యాప్తంగా లభించే కోబాల్ట్లో సగానికి పైగా కాంగో(డీఆర్సీ)లోనే ఉన్నట్లు ఇటీవల వెల్లడించిన నివేదికలో ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ఇలా ఆఫ్రికాలోని వనరులను ఉపయోగించుకుని కొన్ని దేశాలు లాభాలు పొందుతున్నాయనే వాదన కూడా ఉంది.

జీవ ఇంధనంపై ప్రపంచ కూటమి ఏర్పాటు

ప్రధాని మోడీ కీలక ప్రకటన

దేశ రాజధానిలో జరుగుతున్న జీ20 సమ్మిట్లో రెండో సెషన్ ప్రారంభమైంది. జీ20 సమ్మిట్లో ప్రధాని మోడీ మొదటి సెషన్లోనే అనేక ప్రధాన నిర్ణయాలు తీసుకున్నారు. జీ20 తొలి సెషన్ను ముగించిన అనంతరం ప్రధాని మోదీ ఈరోజు మీడియాతో మాట్లాడారు. జీవ ఇంధనంపై ప్రపంచ కూటమిని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. క్లీన్ ఫ్యూయల్ వినియోగాన్ని ప్రోత్సహించడానికి జీవ ఇంధనంపై ప్రపంచ కూటమని ఏర్పాటు చేయడానికి అంగీకరించినట్లు ప్రధాని వెల్లడించారు. ఈ కూటమిలో ప్రపంచమంతా చేరాలని కోరారు. ఈ చొరవలో చేరాలని భారతదేశం యావత్ ప్రపంచాన్ని ఆహ్వానిస్తోందని ప్రధాని అన్నారు. పరిశుభ్రమైన వాతావరణాన్ని సృష్టించేందుకు కట్టుబడి ఉన్నామని ప్రధాని అన్నారు. జీ20 సదస్సులో, పర్యావరణం, వాతావరణ పరిశీలనల కోసం జీ20 ఉపగ్రహ మిషన్ 'జీ20 శాటిలైట్ మిషన్ ఫర్ ఎన్విరాన్మెంట్ అండ్ క్లైమేట్ అబ్జర్వేషన్'ను ప్రారంభించాలని భారతదేశం ప్రతిపాదించింది. గ్రీన్ క్రెడిట్ ఇనిషియేటివ్స్తో కలిసి పని చేయాలని జీ20 దేశాలను ప్రధాని మోడీ కోరారు. దీనితో పాటు పెట్రోల్లో ఇథనాల్ కలపడాన్ని 20 శాతానికి పెంచడానికి భారతదేశం ప్రపంచ స్థాయి చొరవను ప్రతిపాదించింది. సమ్మిళిత శక్తి పరివర్తన కోసం ట్రిలియన్ల డాలర్లు అవసరమని, అభివృద్ధి చెందిన దేశాలు ఇందులో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ప్రధాని అన్నారు. జీ-20 సమ్మిట్ తొలి సెషన్ తర్వాత ప్రధాని మోదీ పలు కీలక ప్రకటనలు చేశారు. జీ20 సమ్మిట్లో ఢిల్లీ డిక్లరేష్ప ఏకాభిప్రాయానికి వచ్చినట్లు ప్రధాని మోడీ వెల్లడించారు. ఏకాభిప్రాయాన్ని ప్రకటిస్తూ దీనిని సాధ్యం చేసేందుకు కృషి చేసిన జీ20 షెర్పాలు, మంత్రులు, ఇతర అధికారులకు ప్రధాని మోడీ కృతజ్ఞతలు తెలిపారు. సదస్సు తొలిరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు జో బిడెన్, యూకే పీఎం రిషి సునాక్, ఆస్ట్రేలియా పీఎం ఆంథోనీ అల్బనీస్, జపాన్ పీఎం ఫుమియో కిషిడా, చైనా పీఎం లీ కియాంగ్, ఇండోనేషియా అధ్యక్షుడు విడోడో, సౌదీ అరేబియా క్రౌన్ పిన్స్ మహ్మద్ బిన్ సల్మాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ లూలా డా సిల్వా మొదలైన ప్రముఖ ప్రపంచ నాయకులతో సమావేశమయ్యారు.

జీ20 అతిథుల ముందు.. వాస్తవాలను దాచిపెడుతున్నారు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 : దేశ రాజధానిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సుందరీకరణ పనుల్లో భాగంగా దిల్లీ లోని మురికివాడలను కూల్చివేసి, అక్కడి ప్రజలను తరలించినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తూ.. కేంద్రంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రపంచ నేతల ముందు వాస్తవాలను దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. జీ20 సదస్సు కోసం కొన్ని రోజులుగా దిల్లీలో విస్తత ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే కోతులు, ఇతర జంతువులు వేదిక ప్రాంగణం వద్దకు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇక, సుందరీకరణ కోసం మురికివాడల్లోని ప్రజలను తొలగించి, అవి కనబడకుండా గ్రీన్ షీట్లతో కవర్ చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన కొన్ని దృశ్యాలు కాంగ్రెస్ సోషల్మీడియాలో పోస్ట్ చేయడంతో ఇవి కాస్తా వైరల్ అయ్యాయి. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తూ.. ''మన పేద ప్రజలను, జంతువులను కేంద్ర ప్రభుత్వం దాచిపెడుతోంది. జీ20 సదస్సు కోసం మన దేశానికి విచ్చేసిన అతిథుల నుంచి వాస్తవాలను దాచిపెట్టాల్సిన అవసరం లేదు'' అని ఎక్స్ (ట్విటర్)లో రాసుకొచ్చారు. ఇదిలా ఉండగా.. జీ20 సదస్సుకు విచ్చేసిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్.. శుక్రవారం రాత్రి భారత ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. అయితే వీరిద్దరి మధ్య జరిగిన భేటీలో 'దిల్లీలో మురికివాడల తొలగింపు' అంశం చర్చకు వచ్చిందా అని అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం ప్రతినిధిని ఓ విలేకరి అడిగారు. దీనికి ఆ ప్రతినిధి బదులిస్తూ.. అమెరికా, భారత్తో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేయడమే మా ద్వైపాక్షిక సంబంధాల ముఖ్య ఉద్దేశం. దీని గురించే ఇరు దేశాధినేతలు చర్చించుకున్నారు అని తెలిపారు.

మొరాకోలో మృత్యుఘోష..

మర్రాకేశ్: ఆఫ్రికాలోని మొరాకోలో సంభవించిన భూకంపం అక్కడ కనీవినీ ఎరుగని నష్టాన్ని కలిగించింది. శుక్రవారం రాత్రి సంభవించిన భారీ భూకంపం తీవ్రతకు వందల మంది ప్రాణాలు కోల్పోవడంతోపాటు అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. మృతుల సంఖ్య ఇప్పటికే 1,037కి చేరుకోగా.. మరో 1,204 మంది గాయాలపాలయ్యారు. వీరిలో 721 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల్లో చిక్కుకున్న వారికోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. రోడ్లు కూడా ధ్వంసం కావడంతో మారుమూల ప్రాంతాలకు రెస్క్యూ సిబ్బంది వెళ్లేందుకు ఆటంకం ఎదురవుతోంది. దీంతో అక్కడి మృతులు, క్షతగాత్రుల పరిస్థితి తెలియరాలేదు. పర్యాటక ప్రాంతమైన మర్రాకేశ్కు నైరుతి దిశగా 71కిలోమీటర్లు దూరంలో శుక్రవారం రాత్రి ఈ భూకంపం సంభవించింది. భూకంప లేఖినిపై తీవ్రత 6.8గా నమోదైందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే(ఖ్ఎఖ్) వెల్లడించింది. ముఖ్యంగా చారిత్రక ప్రాంతమైన అల్ హౌజ్లో ప్రమాద తీవ్రత అధికంగా ఉంది. గత 120ఏళ్లలో అక్కడ ఇంతటి ప్రకృతి విపత్తు ఎన్నడూ సంభవించలేదు. అక్కడి పురాతన కట్టడాలు భూకంపాలను తట్టుకునే విధంగా లేకపోవడంతో నష్టం తీవ్రత అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. రంగంలోకి దిగిన రెస్క్యూ సిబ్బంది వెతుకుతున్నా కొద్ది మృతదేహాల సంఖ్య భారీగా పెరుగుతుండటం ఆందోళన కలిగించే విషయం. ఊహించని భూకంప విపత్తును ఎదుర్కొనేందుకు మొరాకో రాజు మొహమ్మద్ VI సైన్యాన్ని రంగంలోకి దిగాలని ఆదేశించారు. తక్షణమే సహాయక చర్యలు చేపట్టడంతోపాటు క్షేత్రస్థాయిలో తాత్కాలిక ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇతర దేశాల సహాయం అవసరం ఉన్నప్పటికీ మొరాకో ప్రభుత్వం అధికారికంగా అటువంటి సహాయాన్ని కోరలేదని అంతర్జాతీయ వార్తా సంస్థలు వెల్లడించాయి.

పట్టాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ గృహాలు నిర్మించుకోవాలి

- పిల్లలను బాగా చదివించుకోండి
- జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

నంద్యాల, సెప్టెంబర్ 09,మనం న్యూస్ : నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం కింద పట్టాలు పొందిన ప్రతి ఒక్కరు గృహాలు నిర్మించుకుని సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి లబ్ధిదారులను సూచించారు. శనివారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సునీత అమతరాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తోందన్నారు. ఇందులో భాగంగా నంద్యాల పట్టణంలోని నూనెపల్లి హరిజనవాడ, విజయపురి కాలనీ, మూలసాగరం, షాదిక్ నగర్ తదితర ప్రాంతాల్లోని అర్హులైన 255 మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పట్టాలు పొందిన ప్రతి ఒక్కరూ గహాలు నిర్మించుకొని తన సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బొమ్మల సత్రం నుండి నూనెపల్లె వరకు రోడ్డుకిరు వైపులా ఉన్న పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేసి పంపిణీ చేస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి ఏవైనా సమస్యలు తలెత్తితే గహ నిర్మాణ శాఖ, మున్సిపల్ అధికారులను సంప్రదించి పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. కొత్త ఇంటి నిర్మించుకొని కొత్త జీవితం ప్రారంభించాలని... అలాగే పిల్లలందరినీ బాగా చదివించి పేదరికం నుండి బయట పడాలని కోరారు. ప్రభుత్వ ప్రవేశపెట్టిన నాడు నేడు, అమ్మబడి తదితర సంక్షేమ కార్యక్రమాల ఫలాల లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నంద్యాల జిల్లా అయిన తర్వాత వేగంగా అభివద్ధి చెందుతోందని కొత్త కొత్త పరిశ్రమలు కూడా జిల్లాలో నెలకొల్పడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని జెసి వివరించారు.నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల నిరంతర సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు పరస్తోందన్నారు. ఇందులో భాగంగానే అర్హులైన ప్రతి పేదవాని సొంత ఇంటి కల నెరవేర్చాలన్న ప్రధాన ఉద్దేశంతోనే ఇంటిపట్టాతో పాటు గృహాన్ని కూడా నిర్మించి ఇస్తోందన్నారు. పట్టాలు పొందిన ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకోవడంతో పాటు పిల్లలను కూడా బాగా చదివించి ఉన్నత స్థాయిలో జీవించాలని ఆకాంక్షించారు. స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ చేయడంతో పాటు నివసించే కాలనీకి జగనన్న కాలనీ నామకరణం చేస్తున్నామన్నారు. పేదలు నిర్మించుకునే ప్రతి ఇంటికి ప్రభుత్వము 1,80,000 రూపాయలు ఉచితంగా అందజేస్తుందన్నారు. అలాగే కాలనీలో త్రాగునీటి వసతి, డ్రైనేజీ కాలువలు, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు అన్నిటిని సమకూరుస్తున్నామన్నారు. పొదుపు లక్ష్మి సభ్యులు ఉంటే వారికి కూడా అదనంగా మరో 35,000 రూపాయల రుణం అందించేందుకు కషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

కర్ణాటక అక్రమ మద్యంపై తరలింపుపై సబ్ పోలీసుల గట్టి నిఘా

ఆదోని, సెప్టెంబర్ 09. మనం న్యూస్ : అక్రమ కర్ణాటక మద్యం తరలింపుపై సబ్ పోలీసులు గట్టి నిఘా ఉంచారు. శనివారం మండలంలోని పెద్ద పెండేకల్లు గ్రామ సమీపంలో హనుమప్ప దేవాలయం వద్ద అక్రమ మద్యం తరలిస్తున్న పిం జరి హుస్సేన్ సాబ్ ఇస్వీ గ్రామం,హమీద్ కామవరం, కాసిం కమవరంతో పాటు పెద్ద పెండేకల్లు గ్రామానికి చెందిన గోపాల్ కలిసికట్టుగా అక్రమ సంపాదన కోసం కెఎ05 ఎంబి7538 నెంబర్ గల ఫోర్డ్ ఐకాన్ వాహనంలో 30 కర్ణాటక మద్యం బాక్సులు మిట్టు మధ్యాహ్నం 12బీ30లకు తరలిస్తుండగా రాబడిన సమాచారం మేరకు సబ్ సిఐ హరికష్ణ నేతత్వంలో ఎస్సై శివప్రసాద్, మరో ఎస్సైతో పాటు సిబ్బంది తనిఖీలు చేపట్టి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, అక్రమమద్యాన్ని, వాహనాన్ని సీజ్ చేశారు. నిందితులను రిమాండ్కు పంపుతున్నట్లు విలేకరుల సమావేశం ద్వారా సిఐ హరికష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ హరికష్ణ మాట్లాడుతూ నేటితరం యువకులు చెడు అలవాట్లకు బానిసై అక్రమ సంపాదన పెన దృష్టి పెట్టి కుటుంబాలను నాశనం చేసుకోవడం జరుగుతుందని, ఒక్కసారి భార్య, పిల్లలపై దృష్టి పెట్టి చేసే పనులు సక్రమంగా ఉండాలని, అప్పుడే కుటుంబాలలో వెలుగులు నింపిన వారవుతారని తెలియజేశారు. ఎక్కడైనా ఎవరైనా సరే అక్రమ మద్యం తరలింపుకు పాల్పడినట్లు తెలిస్తే చెప్పు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి మహాపల్లకి మహోత్సవ ఆహ్వానం అందజేత

కోసిగి, సెప్టెంబర్ 09, (మనం న్యూస్) : సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా చివరి సోమవారం మహాపల్లకి మహోత్సవ కార్యక్రమం కోసిగి మండలం కందుకూరు గ్రామంలో జరుగుతున్న ఉత్సవాలకు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరులోని భీమా నిలయం నందు టిటిడి బోర్డు సభ్యులు శ్రీ వై. సీతారామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి మహా పల్లకి మెత్సవమునకు ఆహ్వానించిన వైయస్సార్సీపీ మండల కన్వీనర్ బెట్టనగౌడ్,మండల నాయకులు నాడిగేని నాగరాజు, కందుకూరు గ్రామ నాయకులు తాయన్న, నాగిరెడ్డి, దేవేంద్ర, వీరయ్య గౌడ్, వీరారెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్ తీరును ఖండించిన రామాంజనేయులు

కౌతాళం, సెప్టెంబర్ 09. (మనం న్యూస్): కౌతాళం మండల కేంద్రంలో జనసేన మండల నాయకుడు రామాంజనేయులు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నాయుడు అరెస్టును తీవ్రంగా ఖండించారు విరుతోపాటు జనసేన నాయకులు భారీ సంఖ్యలో నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆధారాలు చూపించకుండా అర్ధరాత్రి చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. గతంలో విశాఖపట్నంలో జనసేన పట్ల ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగిందని నాయకులు గుర్తు చేశారు అలాగే ఏ తప్పు చేయని జనసేన పార్టీ నాయకులపై మర్డర్ కేసులు పెట్టి జైలుకు నెడుతున్నారంటూ విమర్శించారు అన్నారు 2024లో కచ్చితంగా జనసేన టిడిపి పార్టీ వైసీపీకి గద్దెదించి ప్రభుత్వాన్ని స్థాపిస్తుంది అని తెలిపారు జనసేన పార్టీ మండల నాయకులు డిమాండ్ చేశారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

- కొనసాగిన నిరసన దీక్ష

కర్నూలు, సెప్టెంబర్ 09, మనం న్యూస్ : పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆశపోగు పరమేష్ మాదిగ, పాముల కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కో-కన్వీనర్ రెడ్డిపోగు భాస్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కల్లూరు సీనియర్ నాయకులు కాశపోగు సూరిలు డిమాండ్ చేశారు శనివారం శ్రీకష్ణదేవరాయల సర్కిల్ రెండవ రోజు నిరసన దీక్ష కార్యక్రమం పాముల కుమార్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ,షెడ్యూల్డ్ కులాలలో ఉన్న 59 కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల ఫలాలు అందాలని విద్యా ఉద్యోగ రంగాలలో షెడ్యూల్ కులాలు సంపూర్ణంగా అభివద్ధి చెందాలని పోరాటం చేస్తూ ఎస్సీ వర్గీకరణ జరగాలని మహా జననేత మందకష్ణ మాదిగ నాయకత్వంలో 29 సంవత్సరాలుగా సుదీర్ఘమైన పోరాటం చేస్తున్న విషయం తమరికి తెలియంది కాదు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చేస్తున్న షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ పోరాటంలో 48 మంది ప్రాణత్యాగం చేశారు మరెన్నో కుటుంబాలు వర్గీకరణ కోసం జీవితాలను త్యాగం చేసి వర్గీకరణ జరగాలని పోరాటం చేశాయి. 1994వ సంవత్సరం నుంచి చేస్తున్న మా పోరాటానికి ఆనాటి గౌరవ చంద్రబాబు గారి ప్రభుత్వం వర్గీకరణ చేయడం ద్వారా కేవలం నాలున్నర సంవస్తారాలలో 22500 ఉద్యోగాలు అదేవిధంగా వేలాది విద్యా అవకాశాలు రావడం జరిగింది.2004 వ సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణ రద్దయిన తర్వాత మరో పోరాటానికి సిద్ధమై ఇరవై సంవత్సారాలుగా చేస్తున్న మా పోరాటానికి ఆనాటి కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి మమ్ములను మోసం చేసింది.2014 వ సంవత్సారలంలో అధికారంలోకి రావడానికి ఆనాటి భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉన్నటువంటి నరేంద్ర మోడీ షెడ్యూల్ కులాల వర్గీకరణ చేస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి వంద రోజుల్లో వర్గీకరణ చేస్తారని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన 9 సంవత్సరాల కాలం పాటు వర్గీకరణ చేయకుండా వంచనకు గురిచేసింది అయితే ఈ నెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగు అమతకాల ప్రత్యేక సమావేశాలలో షెడ్యూల్ కులాల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి మాదిగలకు మరియు అనుబంధ కులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు నుంచి 22వ తారీకు వరకు జరుగు మాదిగల నిరసన దీక్షలను కొనసాగిస్తామని తెలియజేస్తున్నాము ఈకార్యక్రమంలో కలమండలి రాష్ట్ర అధ్యక్షులు రెడ్డిపోగు విజయ్ మాదిగ,ఫోటోగ్రాఫి డేవిడ్ మాదిగ,ఎమ్మార్పిస్ సీనియర్ నాయకులు ములకలపల్లి సుందర్ మాదిగ,మల్లెపోగు చందు మాదిగ,నాగరాజు మాదిగ, ఎమ్మార్పియస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అక్రమ అరెస్టులతో తెలుగుదేశం పార్టీ గెలుపును ఆపలేరు

- వై నాగేశ్వరరావు యాదవ్ తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్

కర్నూలు సెప్టెంబర్ 09. మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరేస్తున్న ఖండిస్తూ శనివారం కర్నూలులోనే తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం జరిగినది సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ,ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమశిట్టి వెంకటేశ్వర్లు ,తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వరరావు యాదవ్ , బీసీ సెల్ అధ్యక్షులు సత్రం రామకష్ణుడు ,పరమేష్ ,యల్లప్ప ,అబ్బాస్, బాలు, సురేష్ గౌడ్, చంద్రబోస్, ప్రభాకర్, గణేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాసి రాజ్యాంగం ఈ భారతదేశానికి ఇచ్చాడు. దాంట్లో భాగంగా పాలక ప్రభుత్వం, ప్రతిపక్షాలు, ప్రజలు, అధికారులు,వ్యవస్థ, ఇవన్నీ ఉంటాయి కానీ ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని అ భివృద్ధి బాటలో ఉంచి ఇతర రాష్ట్రాలకు దీటుగా మన ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దిన నాయకున్ని తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయం అని ఓర్వలేక ఇలాంటి తప్పుడు కేసులు బనాయించి మా ఆది నాయకుడిని అరెస్టు చేపి యడం దారుణం.ఈ సైకో వైసీపీ నాయకులను విసిగిపోయారు పిచ్చి పరా కాష్టకు చేరింది కాబట్టే చంద్రబాబు నాయుడుని అరెస్టు చేపించారు. ఈరో జు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు బ్లాక్ డే. ఈ వైసీపీ నాయకుల తప్పు తెలుసుకుని మా నాయకుడిని వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతాము.సైకో ప్రభుత్వానికి తుడిచి పెట్టేంత వరకు నిద్రపోము. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యదర్శి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ,తెలుగుదేశం పార్టీ వైపు ప్రజల యొక్క మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది రాబోయే ఎన్నికల్లో వైసిపి ఓటమి ఖాయం.

న్యాయదేవత సిగ్గుతో తలదించుకునే పరిస్థితి

- టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు బి.టి. నాయుడు ఆరోపణ

నంద్యాల, సెప్టెంబర్ 09, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బస చేసిన నంద్యాల పట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్‌ను శనివారం తెలలవారుజామున పోలీస్ బలగాలతో డిఐజి రఘురామిరెడ్డి యస్.పి.లు, డి.యస్.పి.లు, సి.ఐ.లు, యస్.ఐ.లు, 500 మంది పోలీస్‌లతో చుట్టుముట్టి అరెస్ట్ చేయడం పట్ల న్యాయ దేవత సిగ్గుతో తలదించుకునే పరిస్థితిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేశారని కర్నూల్ జిల్లా తెలుగదేశం పార్టీ అధ్యక్షులు బిటి నాయుడు విమర్శించారు. బండి ఆత్మకూరు నిరసన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో బిటి నాయుడు మాట్లాడుతూ యఫ్.ఐ.ఆర్.లో పేరు లేకపోయినా అరెస్టు చేయడం డా.బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగానికి, మరియు భారత పార్లమెంట్లో చేసిన చట్టాలకు విరుద్ధమని అన్నారు. నిన్న రాత్రి 12 గంటల సమయంలో చంద్రబాబుని అరెస్టు చేస్తారన్న ముందస్తు సమాచారం తనకు అందడంతో వెంటనే నేను చంద్రబాబునాయుడు బసచేసిన నంద్యాల ఆర్.కె. ఫంక్షన్హాల్కు చేరుకోవ డం జరిగిందన్నారు. వత్తిరీత్యా న్యాయవాధినైన నేను అక్కడ డి.ఐ.జి. గారితో పాటు అక్కడికి వచ్చిన పోలీస్ అధికారులతో న్యాయపరంగా యఫ్.ఐ.ఆర్.లో పేరులేని వ్యక్తులను అరెస్టు చేసే అధికారం ఎవ్వరికి లేదనీ తనతో పాటు న్యాయవాదులము సుమారు 5 గంటల పాటు వారిని నిలువరించడం జరిగిందన్నారు.ఎట్టకేలకు తెల్లవారు జామును 5 గంటలకు నన్ను మరియు నాతోపాటు తెలుగుదేశంపార్టీ నాయకులందరిని అరెస్టు చేసి బండి ఆత్మకూరు పోలీస్ స్టేషను తరలించడం చేశారని,ఆ తర్వాత చంద్రబాబునాయుడుని విజయవాడకు తీసుకొని వెళ్లిన పిమ్మట బండి ఆత్మకూరులో ఉంచిన పార్టీ నాయకులను సొంత పూచికత్తుపై విడుదల చేశారన్నారు .వెంటనే బండి ఆత్మకూరు యన్.టి.ఆర్. సర్కిల్ నందు నిరసన కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించామని తెలిపారు. ప్రస్తుతం జగన్మోహనెడ్డి గారి పాలన ఎమర్జెన్సీని తలపిస్తుందనీ, దేశద్రోహులను, తీవ్రవాదులను అరెస్టు చేసినట్లు అర్ధరాత్రి అరెస్టులు చేయడం భారత రాజ్యాంగాన్ని, చట్టాన్ని అగౌరవపర్చడమేననీ గతంలో స్కిల్ డెవలప్మెంట్కు సంభందించి కేసులో ఏమాత్రం ప్రమేయం లేని చంద్రబాబు ఇరికించడానికి జగన్‌కు అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల కాలం పట్టిందా ? అని ప్రశ్నించారు. ఆర్థిక నేరగాడైన జగన్ 16 నెలలు జైలు జీవితం గడిపి బెయిల్ పై బయట ఉన్నారు. కనుక ప్రతి ఒక్కరిని జైలుకు పంపించి తప్తి చెందాలని ఉబలాటపడుతున్న సైకో జగన్కు త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్పడం తద్యమనీ ఆయన వివరించారు. ఐ.పి.సి. సెక్షన్ 409 క్రింద నాబ్బెయిలబుల్ కేసు నమోదు చేసి పోలీస్ వ్యవస్థను దుర్వినియోగ పరిచారని, ఈ రోజు జరిగిన సంఘటనతో న్యాయదేవత సిగ్గుతో తలదించుకుంటుందని తెలుపుతూ అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబు గారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలం కలిసి జిల్లా దిగ్బందం చేస్తామని, తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని తెలియజేశారు.అరెస్టు అయిన వారిలో బీద రవిచంద్రయాదవ్, బి.సి. జనార్దన్ రెడ్డి, బి.వి. జయనాగేశ్వరరెడ్డి, బుడ్డా రాజశేఖరరెడ్డి, భూమా బ్రహ్మానందరెడ్డి భూమా జగత్ విఖ్యాత రెడ్డి, మౌలానా ముస్తాక్ అహ్మద్, దాశెట్టి శ్రీనివాసులు. ఇతర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నామమాత్రంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

జూపాడుబంగ్లా, సెప్టెంబర్ 09, (మనం న్యూస్) జూపాడు బంగ్లా మండలంలో నామమాత్రంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని 12 పంచాయతీల్లో 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి 31 వరకు జరిగిన 787 పనులకు గాను ఖర్చు చేసిన రూ 6.09 కోట్ల నిధుల పై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఉపాధి హామి కార్యాలయ ఆవరణంలో పీడీ రామచంద్రారెడ్డి అధ్యక్షతన శనివారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. డీఆర్పీలుఆయా గ్రామాల్లో పనుల్లో గుర్తించిన లోపాలను అధికారులకు వివరించారు. వివిధ పనుల్లో జరిగిన అక్రమాల పై రూ.43,414 రికవరీ,జరిమాన రూ.18,500 ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు పీడీ సలీం భాషఏపీడీ అన్వరాబేగం, విజిలెన్స్ అధికారి బాలజీనాయక్, క్వాలిటీ కంట్రోల్ అధికారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్స్

జూపాడు బంగ్లా, సెప్టెంబర్ 09, (మనం న్యూస్): మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జూపాడు బంగ్లా మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల బాలబాలికలకు ఈనెల 11 తారీకు బాలురు 12వ తారీకు బాలికలు యు 14 యు 17 విభాగాలలో కబడ్డీ కోకో వాలీబాల్ బాల్ బ్యాడ్మింటన్ బ్యాట్మింటన్ త్రోబాల్ కెన్నికాయిట్ యోగ అథ్లెటిక్స్ మొదలగు క్రీడాంశాలలో మండలంలోని గవర్నమెంట్ స్కూల్ గ్రౌండ్ నందు టోర్నమెంట్కం సెలక్షన్స్ జరుగునని మండల కోఆర్డినేటర్ పి శ్రీనివాసులు తెలియజేశారు

టీటీడీ పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డికి సన్మానం

మంత్రాలయం, సెప్టెంబర్ 09, (మనం న్యూస్ : టీటీడీ పాలక మండలి సభ్యులుగా ఎంపికైన వై. సీతారామిరెడ్డికి, శ్రీశైలం ట్రస్టు బోర్డు సభ్యులు జంగం సుజాత శంకర్, ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు రేణుకమ్మ, జగదీష్ స్వామి శనివారం పూల మాలలు, దుశ్శాలవ వేసి ఘనంగా సన్మానించారు. వీరితో పాటు బసవరాజు, వీరభద్ర, మల్లేష్ స్వామి, చంద్ర స్వామి, వీరేష్ స్వామి, చిన్న శంకర్ స్వామి తదితరులు ఉన్నారు.

నారా చంద్రబాబునాయుడుని తక్షణమే విడుదల చేయాలి

- మండల టీడీపీ నాయకులు

ప్యాపిలి, సెప్టెంబర్ 09, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ ప్యాపిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నల్ల కండువాలతో పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు.. నాయకులకు, కార్యకర్తలకు బ్లాక్ డే . చంద్రబాబు నాయుడుని తక్షణమే విడుదల చేయకపోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు,నిరసన కార్యక్రమాలు చేపడతాం తెలిపారు. నిరసనలో బూశెట్టి చిన్న సుంకయ్య, గండికోట రామసుబ్బయ్య, పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గొల్ల రామ్మోహన్ యాదవ్, గడ్డం అంకిరెడ్డి, సుదర్శన్ ప్రసాద్ రెడ్డి, నడిగడ్డ నాగేంద్ర గండికోట పెద్ద రామాంజనేయులు, కొంగనపల్లి మధు, ప్రిన్సిపాల్ మధు, రామచంద్రుడు, చల్ల వీర,ఖాజా పీరా, మౌలాలి రెడ్డి, మల్లి, కలచట్ల రామచంద్రుడు, బర్మ శ్రీధర్, ఎస్కే వలి పూజారి శివకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

రాజగోపురం కొరకు విరాళం అందజేత

కౌతాళం, సెప్టెంబర్ 09 (మనం న్యూస్): కౌతాళం మండల పరిధిలోని ఉరుకుందలో వెలిసిన శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణం కొరకు అమరవై (జోగులాంబ గద్వాల్) వాస్తవ్యులు గండ్ల గంగాధర్ తండ్రి గండ్ల వీరన్న వారు ?.1,00,116/- విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము, లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన పర్యవేక్షకులు జేకే మల్లికార్జున మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం పిరికిపంద చర్య

దేవనకొండ 09, సెప్టెంబర్ మనం న్యూస్ : తెర్నెకల్ చిన్న రాముడు మాట్లాడుతూ జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నిన ఎన్ని అక్రమ కేసులు పెట్టిన మా నాయకుడిని ఏమి చేయలేరు చివరికి న్యాయమే గెలుస్తుంది. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో నాటి తెలుగుదేశం ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టినటువంటి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఎంతో మంది రాష్ట్రంలో ఉన్నటువంటి యువతకు భరోసా ఇచ్చారు.అందులో అవినీతి జరిగిందని నిరాధారమైన ఆరోపణలతో అరెస్టు చేయడం దుర్మార్గం అని చిన్న రాముడు అన్నారు. జగన్ రెడ్డి మరియు వైసిపి నాయకులు ఎన్ని కుట్రలు పన్నినా ఎన్ని అక్రమ కేసులు బనాయించిన మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు గారిని ఏమి చేయలేరని అంతిమంగా న్యాయమే గెలుస్తుందని రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైసిపిని చిత్తుచిత్తుగా ఓడిస్తారని వేల కోట్ల అవినీతి చేసిన జగన్ రెడ్డిని శాశ్వతంగా జైల్లో కూర్చోబెడతామని తెలియజేశారు.

అధిక సంఖ్యలో మద్దిలేటి స్వామిని దర్శించుకున్న భక్తులు

- 9 55,114 ఆదాయం

బేతంచర్ల, సెప్టెంబర్ 09, మనం న్యూస్ : మండల పరిధిలో ఆర్ ఎస్ రంగాపురం గ్రామం సమీపంలో ఎర్రమల కొండలలో , స్వయం భుగా వెలసిన శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ సన్నిధి లో వేకుజం నుండి శ్రీ మద్దిలేటి స్వామి శ్రీ లక్ష్మీ అమ్మవార్లకు పూజలు నిర్వహించారు శ్రావణ మాస చివరి శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వేకువ జాము నుండి స్వామి లక్ష్మి అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు అధిక సంఖ్యలో వచ్చి న భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా కార్య నిర్వాహక అధికారి పాండురంగారెడ్డి ఆలయ చైర్మన్ సీతారామ చంద్రుడు ఏర్పాటు చేశారు. శనివారం ఒక్క రోజు మొక్కుబడులు కేశఖండనం పుట్టు వెం ట్రుకలు రూము బాడుగలు లడ్డు ప్రసాదాలు ద్వారా 9,55,114 రూ పాయల ఆదాయం చేకూరినట్లు కార్యనిర్వాహక అధికారి పాండు రెడ్డి ఆలయ చైర్మన్ సీతారామ చంద్రుడు తెలిపారు.

నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఊరేగింపు

పత్తికొండ, సెప్టెంబర్ 9, మనం న్యూస్: పత్తి కొండ పట్టణంలో శ్రావణమాస చివరి శనివా రం ఉత్సవాల సందర్భంగా నాయి బ్రా హ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున శ్రీ పెద్ద ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహ ఊరే గింపు నిర్వహించడం జరిగింది.ఈ పూ జా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలు గుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాంబ శివారెడ్డి.టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి ఎం.అశోక్ కుమార్ పాల్గొని ఆంజనేయ స్వామి విగ్రహాన్ని పట్టణం లోని పురవీధుల గుండా ఊరేగించి పెద్ద ఎత్తున పూజలు ని ర్వహిం చారు. అనంతరం దేవాలయం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సేవా సం ఘం పట్టణ అధ్యక్షులు తిక్కన్న.ఉపాధ్య క్షులు ప్రసాద్,ప్రధాన కార్యదర్శి మల్లికా ర్జు న,కోశాధికారి రామాంజనేయులు,కార్యద ర్శులుమనోహర్, బా బు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

స్వతహా ఆదాయం దిశగా నగరపాలక అడుగులు

కర్నూలు, సెప్టెంబర్ 9, మనం న్యూస్ : ప్రజాపన్నులే కాకుండా వాటితో స్వతహా ఆదాయం సమకూర్చే దిశగా సరికొత్త ఆలోచ నలతో నగర పాలక సంస్థ అడుగులు వేస్తోం ది. తాజాగా కొండారెడ్డి బురుజు దగ్గర నూతన పెట్రోల్ పంపును ఏర్పాటు చేశారు. దానిని ఈ నెల 11న నగర ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించనున్నారు. ఇప్పటికే ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తి చేశారు. నగర పాలక సంస్థ, ఇండియన్ ఆయిల్ సంస్థ సం యుక్తంగా ఏర్పాటు చేసిన ఈ పంపు నందు మొత్తం 14 మంది సిబ్బందితో నిరంతరంగా తెరి చిఉం డనుంది. నగదు రహిత లావాదేవీలు కూడా జరిగేలా చర్య లు తీసు కున్నారు. ఈ పెట్రోల్ పంపు ఏర్పాటుతో నగర పాలక సంస్థకు ఆదా యంతో పాటు ఖర్చు తగ్గనుంది. నగర పాలక సంస్థ కు చెందిన చెత్త సేకరణ, నీటి సరఫరా, తదితర వాహనాలకు కమి షన్ లేకుండానే పెట్రోల్, డిజీల్ లభించనుంది. కమిషనర్ ఏ.భార్గ వ్ తేజ ప్రత్యేక దష్టితో ఆయన నేతత్వంలో పంపు ఏర్పాటు త్వరి తగతిన పూర్తి అయిం ది. దానిని స్వయంగా ఆయనే పర్యవేక్షిస్తూ, సిబ్బందికి శిక్షణ, ఒప్పం దాలు దిగ్విజయంగా పూర్తి చేశారు.

ఆత్మహత్యల నివారణపై అవగాహన సదస్సు

నంద్యాల ప్రతినిధి. సెప్టెంబరు 09. మనం న్యూస్: సెప్టెంబర్ 10 ప్రపంచ ఆత్మహత్యల నివారణ అవగాహన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ రామకష్ణ పిజి కళాశాల ఆడిటోరియం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ జి సహదేవుడు ,ప్రముఖ మానసిక వైద్యురాలు డాక్టర్ అరిఫా బాను ముఖ్య అతిథులుగా హాజరై మానవ జీవితం యొక్క ఆవ శ్యకత గురించి ఆత్మహత్యలను ఎలా నివారించాలి అనే విషయాల గు రించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, శ్రీ రామకష్ణ విద్యా సంస్థల మేనేజర్ ప్రగతి రెడ్డి, సీనియర్ లెక్చరర్ శ్రావణి, మాస్టర్ పబ్లిక్ స్కూల్

కరస్పాండెంట్ హలిమ, రెడ్ క్రాస్ డి ఎఫ్ ఓ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి డా.ఆరిఫా భాను మాట్లాడారు. నిరాశ మరియు భ్రమలు కారణంగా చాలా పరిష్కారాలు ఉన్నాయని ఆ మె చెప్పారు. ఆత్మహత్య చేసుకోవడం కంటే ఆమె అన్ని ఆచరణాత్మక ఉదాహరణలను ఇచ్చింది.మరియు కూడా దష్టి పెట్టింది దారితీసిన అనే క అంశాలపై సహాయం చేయడానికి విద్యార్థులుడిప్రెషన్‌లో ఉన్న స్నేహి తులు గురించి తెలిపారు.విద్యార్థులను ఉద్దేశించి డా.గేలివి సహదేవుడు మాట్లాడారు. శ్రీరాముడు,వివేకానంద లాంటి వారిని ఉదాహరణలుగా చూపుతూ అతను చాలా సమస్యలను ఎదుర్కొన్నాడు కానీ ఆత్మహత్య చేసుకోలేదు. ఈ సందర్భంగా డాక్టర్ ఆరిఫా భాను డిప్రెషన్ గురించి స్కిజోఫినియా గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు .డోపమిన్ లాంటి హార్మోన్స్ లోపాల వల్ల కూడా ఇలాంటి ఆలోచనలు కలిగే అవకా శం ఉందని కావున మన స్నేహితులలో బంధువులలో ఏకాంతంగా గడి పే వారిని తమలో తాము కుమిలిపోయే వారిని గ్రహించి తగిన వైద్యం అందిస్తే నష్టం నివారించడానికి అవకాశం ఉంటుందన్నారు.డాక్టర్ జెలివి సహదేవుడు మాట్లాడుతూ ఏదైనా తమకు దక్కుతుందని దక్కనప్పుడు ఇలాంటి వాటికి పాల్పడుతుంటారని ఉదయమే పట్టాభిషేకం అని తెలిసి అడవులకు వెళ్లవలసి వచ్చిన శ్రీరామచంద్రుడు ఆ రోజుల్లోనే వెళ్లి మన కు ఆత్మస్థైర్యం ఏంటో తెలిపాడని పురాణ పురుషులు చరిత్రకారులు స్వ తంత్ర సమరయోధులు అంగవైకల్యం ఉండి కూడా ఎన్నో సాధించిన వారిని చూసి మనం స్ఫూర్తిని పొందాలి గాని ఆత్మహత్యకు పాల్పడకూడ దని డాక్టర్ తెలిపారు.

టిడిపి హయాంలో జరిగినవన్నీ స్కాంలే

- స్కాంలలో మంచి స్కిల్స్ ఉన్న వ్యక్తి చంద్రబాబే
- అరెస్టుకు ఎటువంటి రాజకీయ ప్రయోజనాలు లేవు
- ఇన్నాళ్లు వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకున్నారు
- చంద్రబాబు ఐదేళ్ళ పాలనపై విచారణ జరిపించాలి
- వైయస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు బి.వై. రామయ్య, కాటసాని

కర్నూలు సెప్టెంబర్ 9, మనం న్యూస్: గత తెలుగుదేశం ప్రభుత్వం లో జరిగినవన్నీ స్కాంలేనని వైయస్ఆర్ సిపి కర్నూలు, నంద్యాల జిల్లాల అధ్యక్షులు, మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆరోపించారు. శనివారం వారు నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయం లో విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా బి.వై. రామయ్య మా ట్లాడుతూ స్కాంలు చేయడంలో చంద్రబాబుకు మంచి స్కిల్స్ ఉన్నాయ ని, అలాంటి నాయకుడు దేశంలోనే లేరనేది తాము ఒప్పుకుంటామన్నా రు. ఇన్నాళ్లు వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకోని 'ఆడిందే ఆట'గా నడిచింద ని ఇకపై అలాంటివి సాగబోవన్నారు. యువతకు నైపుణ్యాభివద్ధి కోసమ ని స్కిల్డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసుకుని, ఆ సంస్థ పేరుతో డబ్బులు కొట్టేయడం తప్పు కాదా? అని ప్రశ్నించారు. చంద్రబాబును స మర్థిస్తున్న వాళ్ళు దీనికి సమాధానం చెప్పాలన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ళ పాలనలో ప్రతి శాఖలో ఎన్నో స్కాంలు జరిగాయని తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చెప్పామని, ఆ స్కాంలన్నింటిపై విచారణ జరిపించాలని డి మాండ్ చేశారు. చంద్రబాబు అరెస్టుపై ఎటువంటి రాజకీయ ప్రయోజనా లను తాము ఆశించలేదని, చట్టం ప్రకారమే చంద్రబాబును అరెస్ట్ చేసిన ట్లు స్పష్టం చేశారు.ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ పక్కా ఆధారాలతోనే చంద్రబాబును సిఐడి అధికారులు అరెస్టు చేశారన్నారు. 2018లోనే ఈ స్కాం బయటకు వస్తే చంద్రబాబు తన ప్రమేయం ఉందనే భయంతో విచారణ జరిపించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఐటి, ఈడి శా ఖలు కూడా దీనిపై విచారణ చేపట్టి 8 మందిని అరెస్టు చేశారని గుర్తు చే శారు. శనివారం నంద్యాలలో అరెస్టు సమయంలో చంద్రబాబు ప్రవర్తిం చిన తీరు అభ్యంతరకరం అన్నారు. సింపతీ కోసం టిడిపి నేతలు ప్రభు త్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షు రాలు సిట్ర సత్యనారాయణమ్మ, మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ శ్వేతరె డ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.గోపాల్ రెడ్డి, నాయకులు సి.హెచ్. మద్దయ్య, ధ నుంజయ ఆచారి, సందేపోగు శివ, బత్తుల లక్ష్మికాంతయ్య, హుస్సేన్, నా రాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే చంద్రబాబుపై కుట్రలు

- చంద్రబాబు అరెస్టుకు నిరసన వ్యక్తం చేసిన మండల నాయకులు, కార్యకర్తలు

హొళగుంద, సెప్టెంబర్ 09, మనం న్యూస్: రాష్ట్రమంత టా విజయవంతంగా కొనసాగుతున్న ''యువగళ పాదయా త్ర, బాబు షురిటీ, భవిష్యత్ కు గ్యారంటీ'' వంటి కార్యక్ర మాలతో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూడలేక చంద్రబా బును అక్రమంగా, అప్రజాస్వామికంగా అరెస్టు చేశా రటని శగుంద మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండి పడ్డారు. చం ద్రబాబు నాయుడు ను అరెస్టు చేయడంతో మం డల కేంద్రం లో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్య కర్తలు స్థానిక బస్టాండు నందు బైఠాయించి,నిరసన కార్యక్ర మం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.... రా ష్ట్రంలో అభివద్ధిని గాలికొదిలేసి కేవలం తెలుగుదేశం పార్టీకి వ స్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేయించడం దారుణమని అన్నారు. యావత్ భార త దేశంలో ఉన్న తెలుగు ప్రజలు చంద్రబాబు నాయుడు అక్ర మ అరెస్టును ఖండి స్తున్నారని అన్నారు. వైసిపి ఇలాంటి అరె స్టులతో తెలుగుదేశం పార్టీ నాయకులను మరియు కార్యకర్తల ను భయపెట్టే ప్రయ త్నం చేస్తోందని అన్నారు.ఇలాంటి అరెసు లకు, వైసిపి పిల్లికూత లకు భయపడేది లేదని అన్నారు. వైసిపి ఇలాంటి అక్రమాలకు దౌర్జన్యాలకు పాల్పడితే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపా ఠం చెబుతారని అన్నారు. ఈ సందర్భం గా ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై శ్రీనివాసులు సి బ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, తెలుగు దేశం మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదం,తెలుగు యువత రా ష్ట్ర కార్యదర్శి శేషగిరి, ఐ- టి డి పి మండల అధ్యక్షుడు నాగేం ద్ర, సిబిఎన్ ఆర్మీ మోయిన్, టీ ఎన్ ఎస్ ఎఫ్ మల్లి,కోట్ల యూ త్ శమి, పార్టీ నా యకులు కాకి సీతయ్య,జుమ్మ సలీం, పీరన్న, మాజీ ఎంపీటిసి ఈరప్ప, తెలుగుదేశం పార్టీ అనుబంధ సం ఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదిలో మన 'జాతి' రత్నాల ప్రతిభ

- విద్యార్థులకు బహుమతుల ప్రధానం

కర్నూలు సెప్టెంబర్ 09మనం న్యూస్ : ప్రతిభావంతులైన మన జా తి రత్నాలను ప్రోత్సహించడం ద్వారా వారు మరింత ఉన్నత స్థానాలకు ఎరుగుతారని రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏ. ఆ నందరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవ న్‌లో ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యం లో బొల్లెపోగు నరసింహారాజు అధ్యక్షతన మాదిగ విద్యార్థుల అభినందన సభ జరిగింది. కార్యక్రమంలో రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఏ ఆనందరావు, ఏపీ సర్వ శిక్ష అభియాన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కారెన్న, ఎస్ టి బి సి కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, కర్నూల్ తాసిల్దార్ శివరాము డు, ధర్మవరం సిఐ శ్యామ్ రావు, వైఎస్ఆర్ సీపీ నాయకులు సిహెచ్ మ ద్దయ్య, జై భీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు జానయ్య, టిపుల్ ఈ ఫౌండర్ రవిరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ. నాగేశ్వరరావు పాలొ న్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఏ ఆనందరావు మాట్లాడుతూ విద్యార్థులు కఠోర దీక్ష, నిరంతర సాధనను అలవర్చుకుని చదివితే ఉన్న త శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుం దన్నారు. ప్రతిభ గల విద్యార్థులు ఏదైతే లక్ష్యాన్ని ఏర్పరచుకున్నారో వా టి లక్ష్యసాధనకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. సన్మా నం పొందిన విద్యార్థులను చూసి 8, 9 తరగతి విద్యార్థులు కూడా ప్రేర ణ ఉంది మంచి మార్కులు సాధించే అవకాశం ఉందన్నారు. ఇలాంటి కా ర్యక్రమాలు మరెన్నో చేపట్టి మన జాతి విద్యార్థుల అభివద్ధికి కషి చేయా లని త్రిపుల్ ఈ ఆర్గనైజర్లకు ఆయన సూచించారు. అనంతరం పదిలో 592 మార్కులు సాధించిన మేకల ఇషితకు ప్రథమ బహుమతి 20వేలు, 590 మార్కులు సాధించిన కూలూరు స్నిగ్ధ కు ద్వితీయ బహుమతి 15 వేలు, 586 మార్కులు సాధించిన జరదొడ్డి నేహ మదిరిమ, దండు ప్రతి భ జాస్మిన్ లకు తతీయ బహుమతి 10 వేల చొప్పున, 14 నియోజకవ ర్గాల టాపర్లకు 5వేలు చొప్పున నగదు బహుమతి, శాలువలతో రాయల సీమ వైస్ ఛాన్సలర్ ఏ. ఆనందరావు సన్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మద్దిలేటి ఉసేన్, రాజన్న, స్వామి గోపాల్, నరేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బజారును రైతులు సద్వినియోగపరచుకోవాలి

- మార్కెట్ కమిటీలో కమిషన్లు తీసుకుంటే చర్యలు తీసుకుంటాం : ఏడీఎం నారాయణస్వామి

పత్తికొండ, సెప్టెంబర్ 9, మనం న్యూస్: మార్కెట్ కమిటీలో ఉన్న రైతు బజార్‌ను రైతులు సద్వినియోగపరచుకోవాలని శనివారం ఏడీఎం నారాయణస్వామి రైతులకు తెలిపారు. ఈసందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతు బజార్లను పున ప్రారంభించాలని రైతు సంఘం స్పందనలో ఇచ్చిన అర్జీలకు స్పందించిన వ్యవసాయ మార్కె ట్ కమిటీ ఏడిఎం నారాయణస్వామి పత్తి కొండ రైతు బజార్ను పరిశీలించి విచా రణ చేపట్టారు విచారణ నిమిత్తం వచ్చిన ఆయన స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రైతు సంఘం నాయకులతో విలేకరుల తో మాట్లాడారు రైతు బజార్లను త్వరలోనే పున ప్రారంభిస్తామని గతం లో అనేకసార్లు రైతులతో అధికారులతో మాట్లాడమని సమావేశాలు ని ర్వహించామని ఆయన తెలిపారు రైతులతో వ్యాపారస్తులతో మాట్లాడి రైతు బజార్లో వ్యాపారాలు చేసు కునే విధంగా చేయాలని మార్కెట్ కమి టీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు రైతు ల నుండి ఎక్కువ కమిష న్లు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపా రు అనంత రం రైతు సంఘం నాయకుడు సిద్దయ్య గౌడ్ మాట్లాడుతూ రైతులకు ఉ ప యోగపడాల్సిన రైతు బజార్ నిరుపయో గంగా ఉందని ఆయన తెలి పారు ప్రభుత్వ సొమ్ము వధాగా అయిపోయిందని రైతులు వ్యాపారాలు చే సుకునే విధంగా అధికారు లు అవగాహన కల్పించలేకపోవడమే వల్ల రై తు బజార్ అభివద్ధికి నోచుకోలేదన్నారు రైతులు రోడ్లపై వ్యాపారాలు చే సుకుంటే తీవ్ర అనారోగ్యాలకి గురి అవుతారని కాబట్టి రైతులు రైతు బ జార్లో వ్యాపారాలు చేసుకో వాలని ఆయన కోరారు వ్యవసాయ మార్కె ట్ కమిటీలు కూరగాయల మార్కెట్లో వ్యా పారస్తులు కుమ్మక్కై రైతుల నుండి ధర తక్కువ కొనుగోలు చేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నా రని ఆయన అధికారులకు తెలిపారు కమిషన్లు 10% తీసుకుంటున్నా రని కమిషన్లకు కకతి పడుతూ అమాయక రైతులను మోసం చేస్తున్న వ్యాపార స్తులపై చర్యలు తీసుకోవాలని లైసెన్సులు రద్దు చే యాలని ఆయన డి మాండ్ చేశారు ఇలాగే కొనసాగితే రైతు సంఘం ఆధ్వర్యంలో ధ ర్నాలు రాస్తారోకోలు చేపడతామని ఆయ న తెలిపారు కార్యక్రమంలో వ్యవసా య మార్కెట్ కమిటీ కార్యదర్శి కార్నలీస్ సూప ర్వైజర్ బీసప్ప సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించిన దేవనకొండ తెలుగుదేశం పార్టీ నాయకులు

దేవనకొండ, సెప్టెంబర్ 9, మనం న్యూస్ : కోట్ల సుజా తమ్మ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజు. ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పని చేసిన గౌరవనీయులు చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం చాలా దారుణమన్నారు. తెలుగు ప్రజల యొక్క ఉని కిని ప్రపంచానికి చాటి చెప్పిన చంద్రబాబు గారిపై ఆధారాలు లేని కేసులు బనాయించి అరెస్ట్ చెయ్యడం దుర్మార్గమైన చర్య. ఇది ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగు వారికి జరిగిన అవ మానం. తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక ఆసహనంతో ఈ విధంగా అరెస్ట్ చెయ్యడం పిరికిపంద చర్య. ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్రబాబు గారు కడిగిన ముత్యంలా అక్రమ అరెస్టును చేదించుకొని వస్తారు. చంద్రబాబు మీద నింద వెయ్యడం సూర్యుని వెలుగుకి చెయ్యి అడ్డు పెట్టడమే అంటూ తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ దుర్మా ర్గపు ప్రభుత్వం తెలుగు ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పి, చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వరల్డ్ నెంబర్ వన్ అల్కారెజ్ అవుట్..

ప్రపంచ నెంబర్ వన్ టెన్నిస్ స్టార్ కార్లోస్ అల్కారెజ్ కూడా యూఎస్ ఓపెన్ నుంచి తప్పుకున్నాడు. సెమీఫైనల్ వరకు దూసుకొచ్చిన అతను.. కీలకమైన మ్యాచ్లో మెద్వెదేవ్ చేతిలో ఓటమి చవిచూశాడు. సెమీస్ ఓటమితో ఈ టోర్నీ నుంచి తప్పుకున్నాడు. దీంతో డిఫెండింగ్ ఛాంపియన్గా ఈ టోర్నీలో అడుగు పెట్టిన అల్కారెజ్ పోరాటం ముగి సింది. సెమీస్ వరకు అద్భుతమైన ఆటతీరుతో దూసుకొచ్చిన అల్కా రెజ్.. రికార్డులు బద్దలు కొడుతూ టైటిల్ డిఫెండ్ చేసుకుంటాడని అంతా అనుకున్నారు. కానీ మెద్వెదేవ్ ఎగ్రెసివ్ ప్లే ముందు అతను నిలవలేకపోయాడు. మొదటి రెండు సెట్లలో మెద్వెదేవ్ పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. ఈ రెండు సెట్లలతో తన ఫస్ట్ సర్వలో మెద్వెదేవ్ 88 శాతం సక్సెస్ సాధించాడు. దీంతో అల్కారాజ్పై ఒత్తిడి తీవ్రమైంది. బ్రేక్ పాయింట్లు సాధించడంలో కూడా అనుకున్నంత సక్సెస్ సాధించలేక పోయాడు. దీంతో ఈ మ్యాచ్లో మెద్వెదేవ్ 7-6 (3), 6-1, 3-6, 6-3 తేడాతో విజయం సాధించాడు. కేవలం మొదటి, మూడో సెట్లో మాత్ర మే అల్కారెజ్ గట్టి పోటీ ఇచ్చాడు. మూడో సెట్లో గెలిచాడు. కానీ మిగతా రెండు సెట్లలో అతనికి మెద్వెదేవ్ ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఈ మ్యాచ్లో అద్భుతంగా ఆడి విజయం సాధించిన మెద్వెదేవ్.. ఫైనల్లో జొకోవిక్తో తలపడతాడు. ఇక ఈ మ్యాచ్ ఓడిన అల్కారెజ్.. తన నెంబర్ వన్ ర్యాంకు కూడా కోల్పోనున్నాడు. ఈ క్రమంలో తన ఓటమి గురించి మాట్లాడిన ఈ స్పెయిన్ స్టార్.. తనకు ఇలాంటి మ్యాచులు హ్యాండిల్ చేసే మెచ్యూరిటీ లేదని అన్నాడు. ఆటలో సమస్యలు వస్తే.. సొల్యూషన్స్ వెతకడంలో తను దిట్ట అనే ఫీలింగ్ ఈ మ్యాచ్తో పోయిందన్నాడు. ఈ ఓటమి అనంతరం మాట్లాడిన అల్కారెజ్.. 'మెద్వెదేవ్ అద్భుతంగా ఆడాడు. నా దగ్గర ఆ ఆటకు జవాబు లేకపోయింది. మ్యాచ్ గెలవడానికి ఎలాంటి సమస్యలు ఎదురైనా సమాధానాలు ఇవ్వగల ఆటగాళ్లలో నేను మెరుగైన వాడిని అని ఇంతకాలం అనుకున్నా. కానీ ఈ మ్యాచ్ తర్వాత నా మనసు మార్చుకుంటున్నా. ఇలాంటి మ్యాచులు హ్యాండిల్ చేసే మెచ్యూరిటీ నాకు లేదు. కాబట్టి దీని నుంచి నేను నేర్చుకోవాలి' అని చెప్పుకొచ్చాడు.

మ్యాచ్ ఓడినా మనసులు గెలిచిన బోపన్న జోడీ..

పోరాటానికి వయసుతో సంబంధం లేదని నిరూపించిన భారత టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న.. యూఎస్ ఓపెన్ పురుషుల డబుల్స్ విభాగంలో తుది మెట్టుపై తడబడ్డాడు. తన సహచరుడు, ఆస్ట్రేలియన్ ప్లేయర్ మాథ్యూ ఎబ్డెన్తో కలిసి యూఎస్ ఓపెన్ ఫైనల్ చేరిన బోపన్న.. ఈ ఘనత సాధించిన అత్యంత పెద్ద వయసు ప్లేయర్గా రికార్డు సృష్టిం చాడు. అదే జోరులో టైటిల్ నెగ్గిన అత్యంత పెద్ద వయసు ప్లేయర్గా మాత్రం రికార్డు సాధించలేకపోయాడు. డిఫెండింగ్ ఛాంపియన్లు రాజీవ్ రామ్, జో సాలిస్బరీ చేతిలో బోపన్న జోడీ ఓటమి చవిచూసింది. ఈ మ్యాచ్లో తొలి సెట్ను 2-6తో నెగ్గిన బోపన్న, ఎబ్డెన్.. ఆ తర్వాత అదే జోరు కొనసాగించలేకపోయారు. దీంతో 6-3, 6-4 తేడాతో వరుస సెట్లలో ఓడిపోయి మ్యాచ్ కోల్పోయారు. ఈ ఓటమితో వీళ్లు రన్నరప్లుగా నిలిచారు. 2010 యూఎస్ ఓపెన్ తర్వాత ఇలా ఒక గ్రాండ్ స్లామ్ ఫైనల్ చేరడం బోపన్న కెరీర్లో ఇదే తొలిసారి కావడం గమనార్హం. అప్పుడు కూడా బోపన్న, ఖురేషీ జోడీ రన్నరప్లగానే నిలిచారు. ఇప్పుడు కూడా అదే ఫలితం రిపీట్ అయింది. 43 సంవత్సరాల ఆరు నెలల వయసులో కూడా కుర్రాళ్లతో పోటీ పడుతూ చెలరేగుతున్న బోపన్న.. యూఎస్ ఓపెన్ ఫైనల్లో కూడా క్రీడాస్ఫూర్తి చాటుకున్నాడు. ఈ మ్యాచ్ ఏడో గేమ్ మూడో సెట్లో అద్భుతమైన దృశ్యం అందర్నీ కట్టిపడేసింది. అప్పటికి 2-4తో ఆ గేమ్లో బోపన్న, ఎబ్డెన్ జోడీ వెనుకపడి ఉంది. ఇక ఆ సెట్లో కూడా 0-15తో వెనుకంజలోనే ఉంది. ఇలాంటి సమయంలో ప్రత్యర్థులు ఇద్దర్నీ కోర్టులో ఒకవైపు తీసుకురావడంలో బోపన్న జోడీ సక్సెస్ అయిం ది. ఆ వెంటనే ఓపెన్ కోర్టుకి ఎబ్డెన్ అద్భుతమైన షాట్ కొట్టడంతో బోపన్న జోడీకి పాయింట్ దక్కింది. కానీ బోపన్న మాత్రం వెంటనే చైర్ అంపైర్ వద్దకు వెళ్లాడు. ఎబ్డెన్ కొట్టిన షాట్ తన భుజానికి రాసుకుంటూ పోయిందని, కాబట్టి ఆ పాయింట్ను ప్రత్యర్థులకే ఇవ్వాలని అడిగాడు. బోపన్న చెప్పే వరకు దాన్ని ఎవరూ గుర్తించకపోవడం గమనార్హం. ఆ తర్వాత రిప్లేలో చూస్తే బంతి బోపన్న భుజాన్ని చాలా లైట్గా టచ్ చేసినట్లు కనిపించింది. ఇది చూసిన ప్రేక్షకులు అతని క్రీడాస్ఫూర్తిని తెగ మెచ్చుకున్నారు. ఆ సెట్ను బోపన్న జోడీ గెలిచింది. కానీ ఆ తర్వాత తడబడి మ్యాచ్ ఓడింది. ఇలా బోపన్న భుజానికి బంతి తాకడాన్ని ఆ స్టేడియం మొత్తంలో ఇద్దరే గుర్తించారు. వాళ్లు బోపన్న, ఎబ్డెన్ మాత్రమే. వాళ్లే వెళ్లి పాయింట్ను ప్రత్యర్థికి ఇవ్వమనడంతో ప్రేక్షకులు కూడా ఆశ్చర్యపోయారు. దీని గురించి మ్యాచ్ అనంతరం మాట్లాడిన బోపన్న.. 'నా కెరీర్ మొత్తం నేను ఇలాగే ఉన్నా. స్కోర్ లైన్ ఏంటి? మ్యాచ్ ఎంత ముఖ్యం? అనేది పాయింట్ కాదు. ఏదైనా కరెక్ట్ కాకపోతే అది తప్పు అంతే' అని తేల్చి చెప్పాడు.

వన్డేల్లో రాణించాలంటే.. సూర్య ఏం చేయాలో చెప్పిన డివిలియర్స్!

వరల్డ్ కప్ టీంలో సూర్యకుమార్ యాదవ్ ఉన్నందుకు తనకు చాలా సంతోషంగా ఉందని సఫారీ లెజెండ్ ఏబీ డివిలియర్స్ అన్నాడు. టీ20ల్లో నెంబర్ వన్ బ్యాటర్గా ఉన్న సూర్యకుమార్.. వన్డేల్లో తన సత్తా చాటలేక పోయిన సంగతి తెలిసిందే. ఈ ఫార్మాట్లో 24 ఇన్నింగ్సులు ఆడిన సూర్య కేవలం రెండు హాఫ్ సెంచరీలు మాత్రమే చేశాడు. కేవలం 24.33 సగటు మాత్రమే నమోదు చేశాడు. ఈ ఫార్మాట్లో తన ఆటతీరు ఏమాత్రం బాగలేదని సూర్య స్వయంగా ఒప్పుకున్నాడు కూడా. డివి లియర్స్ స్టైల్లో మైదానం నలుమూలలా ఆడటాన్ని అలవాటు చేసుకున్న సూర్యపై ఈ సఫారీ లెజెండ్ కూడా అభిమానాన్ని చూపించాడు. 'నేను సూర్యకు చాలా పెద్ద ఫ్యాన్. నేను ఎలా ఆడే వాడినో సూర్య కూడా దాదాపు అలాగే ఆడతాడు. కానీ వన్డేలను మాత్రం తను ఇంకా క్రాక్ చేయలేదు' అని డివిలియర్స్ అన్నాడు. 'అతనికి జస్ట్ చిన్న మైండ్ స్విచ్ కావాలి అంతే. ఆ తర్వాత వన్డేల్లో రాణించడానికి అవసరమైన అన్ని లక్ష ణాలు సూర్యలో ఉన్నాయి. వరల్ కప్ స్క్వాడ్లో సూర్య ఉండటం చూసి నేను చాలా సంతోషించా. ఈ మెగా టోర్నీలో అతనికి ఆడే అవ కాశం కూడా వస్తుందని ఆశిస్తున్నా. ప్రస్తుతం టీమిండియా బ్యాలెన్స్ చూస్తే.. అతనికి టీంలో చోటు దొరకడం కష్టమే అనిపిస్తోంది. కానీ వరల్ కప్ చాలా సుదీర్ఘమైన టోర్నీ. ఏం జరుగుతుందో చూద్దాం' అని చెప్పా డు. అదే సమయంలో వరల్ కప్ టీంలో చోటు దక్కని సంజూ శాంసన్ గురించి కూడా డివిలియర్స్ మాట్లాడాడు. సంజూ వద్ద కూడా క్రికెట్లో ఉండే అన్ని షాట్లు ఉన్నాయని, అయితే వన్డేలు ఆడేందుకు మైండ్ సెట్ మాత్రమే కొంత మారాలని అన్నాడు. వీళ్లిద్దరూ కూడా చాలా గొప్ప ప్లేయర్లని డివిలియర్స్ కొనియాడాడు. విండీస్ టూర్లో పెద్దగా రాణించని సంజూకు ఆసియా కప్లో కూడా చోటు దక్కని సంగతి తెలిసిందే.

గోపీచంద్, శ్రీనువైట్ల కాంబినేషన్లో సినిమా

మన టాలీవుడ్ మ్యాచో హీరో గోపీచంద్ హీరోగా ఇపుడు ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అలాగే రీసెంట్గా రామ బాణం అనే సినిమాతో తాను పలకరించారు. అయితే గోపీచంద్ ఇప్పుడు ఓ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ ని అయితే లాక్ చేయడం జరి గింది. మన టాలీవుడ్లో తన సినిమాలకి అంటూ ఒక మార్క్ని సెట్ చేసుకున్న ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్లతో అయితే ఇప్పుడు గోపీచంద్ ఓ సినిమా చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. ఇదిలా ఉండగా ఈ ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ లో సినిమా ఈరోజే అనౌన్స్ కాగా హైదరాబాద్లో ముహూర్తంతో కూడా స్టార్ట్ అయ్యిం ది. మరి ఈ చిత్రం గోపీచంద్ కెరీర్ లో 32వ సినిమా కాగా దాదా పు ఐదేళ్ల తర్వాత కొత్త సినిమా చేస్తున్నారు. ఇక ఈ చిత్రంతో అయి తే సరికొత్త నిర్మాణ సంస్థ చిత్రాలయం ప్రొడక్షన్ హౌస్ టాలీవుడ్కి పరిచయం అవుతుండగా ఈ బ్యానర్లో మొదటి సినిమాగా అయితే దీనిని నిర్మాణం వహిస్తున్నారు.

తెలంగాణ బ్యాక్డ్రాప్లో కొత్త సినిమా..

ఉయ్యాల జంపాల సినిమాతో డైరెక్టర్గా సూపర్ ఎంట్రీ ఇచ్చాడు విరించి వర్మ. విలేజ్ లవ్ స్టోరీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఇక ఈ సినిమాకు అక్కినేని నాగార్జున నిర్మాతగా వ్యవహరించాడు. ఆ తర్వాత నానితో కలిసి మజ్ను తెరకెక్కించాడు. ఈ సినిమా తర్వా త లాంగ్ గ్యాప్ తీసుకున్నాడు విరించి వర్మ. సుమారు ఏడేండ్ల విరామం తర్వాత మళ్లీ మెగా ఫోన్ పట్టాడు. ప్రస్తుతం వర్కింగ్ టైటిల్తో హైదరాబాద్లో షూటింగ్ జరుపుకుంటుంది. ఈ క్రమంలో మూవీ నుంచి మేకర్స్ టైటిల్ అప్డేట్ ఇచ్చారు. ఈ మూవీ టైటిల్ను 'జితేందర్ రెడ్డి' అని ఫిక్స్ చేసినట్లు మేకర్స్ వెల్లడిం చారు. దీనితో పాటు ఒక పోస్టర్ను కూడా వదిలారు. ఒక నాయ కుడు ప్రజల కష్టాలు వింటున్నట్లు ఈ పోస్టర్ ఉంది. అయితే ఈ సినిమా కోసం పని చేస్తున్న నటీనటులు, ఇతర సాంకేతిక నిపు ణుల వివరాలపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. తెలంగాణ లో జరిగిన వాస్తవ సంఘటనల నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామా గా ఈ సినిమా ఉండబోతుందని తాజా సమాచారం. ముడుగంటి క్రియేషన్స్ డెబ్యూ సినిమాగా రాబోతున్న ఈ చిత్రానికి పాపులర్ మలయాళీ కంపోజర్ గోపీ సుందర్ సంగీతం అందించనున్నాడు.

ఆనంద్ దేవరకొండ 'గం గం గణేశా' ఫస్ట్ లుక్ రిలీజ్

ఇటీవల లవ్ ఎమోషనల్ ఎంటర్టైనర్ మూవీ బేబీతో మంచి సక్సెస్ సొంతం చేసుకున్న యువ నటుడు ఆనంద్ దేవరకొండ తాజాగా నటిస్తున్న మూవీ గం గం గణేశా. కొత్త దర్శకుడు ఉదయ్ శెట్టి తెరకెక్కిస్తున్న మూవీ యొక్క ప్రమోషన్స్ని తాజాగా మేకర్స్ స్టార్ట్ చేసారు. రెండు చేతుల్లో గన్స్ పట్టుకుని ఉన్న హీరో ఆనంద్ దేవరకొండ ఫస్ట్ లుక్ పోస్టర్ని మేకర్స్ కొద్దిసేపటి క్రితం విడుదల చేసారు. ఈ పోస్టర్కి అందరి నుండి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. క్రైమ్ కామెడీ ఎంటర్టైనర్గా రూపొందుతున్న ఈ మూవీని హై లైఫ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి గ్రాండ్గా నిర్మిస్తున్నారు. వైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్న గం గం గణేశా మూవీకి సంబందించిన టీజర్, ట్రైలర్, రిలీజ్ డేట్ వంటి డీటెయిల్స్ అన్ని కూడా అతి త్వరలో వెల్లడి కానున్నాయి.

మనం సినిమా

manamcinema

మెగాస్టార్ 156లో రకుల్ ప్రీత్ సింగ్!

మెగాస్టార్ చిరంజీవికి హీరోయిన్లు సెట్ అవ్వడం ఇబ్బందిగా మారిన సంగతి తెలిసిందే. ఇప్పటికే తమన్నా.. కాజల్ అగర్వాల్.. నయనతార లాంటి భామలు నటించడంతో మళ్లీ వాళ్లని రిపీట్ చేయలేని పరిస్థితి. కొత్త హీరోయిన్ తీసుకుంటే చిరంజీవికి వయసుకు మ్యాచ్ అవ్వడం కష్టం అవుతుంది. ఫాంలో ఉన్న ఏ భామని తీసుకురావలన్నా వయసు అడ్డంకిగా మారుతుంది. ఈ నేపథ్యంలో 156.. 157 చిత్రాల్లో హీరోయిన్లగా ఎవరు ఎంపిక అవుతారు? అన్నది ఆసక్తికరంగా మారింది. 157వ సినిమాకి సంబంధించి అనుష్క.. నయనతారని పరిశీ లిస్తున్నారు. మరి 156వ సినిమాలో హీరోయిన్ పరిస్థితి ఏంటి? అంటే తాజాగా ఈ విషయం వెలుగులోకి వస్తుంది. ఈ సినిమాకి దర్శకుడు ఎవరు? అన్నది ఇంకా నిర్మాతలు ప్రకటించలేదు. స్వయంగా చిరంజీవి పెద్ద కుమార్తె సుస్మిత ఈ చిత్రాన్ని నిర్మించడంతో ఆమె అన్ని దగ్గరుండి చూసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మెగాస్టార్కి జోడీగా రకుల్ ప్రీత్ సింగ్ని రంగం లోకి దించే ఆలోచనలో రామ్ చరణ్ ఉన్నట్లు తెలిసింది. చరణ్కి మంచి స్నేహితురాలు. గతంలో తని ఒరువన్ రీమేక్లో నటించింది. అప్పటి నుంచి ఇద్దరి మధ్య స్నేహం కొనసాగుతుంది. ఇప్పుడా స్నేహంతోనే డాడ్కి హీరోయిన్గా రకుల్ ఒప్పిస్తున్నట్లు సమాచారం. చరణ్ మాటను ఆమె కాదనే అవకాశం లేదు. పైగా చిరంజీవితో ఛాన్స్ అంటే ఏ హీరోయిన్ కాదంటుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.